# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

**అధికార నివేదిక**

OFFICIAL REPORT

గురువారం, జూన్ 19, 2014

**THURSDAY, 19TH JUNE, 2014**

14వ శా.స. 1 వ సమావేశం, వాల్యూం-I నంబరు-1

**14TH L.A. I – SESSION, VOL—I NO.-1**

శక సంవత్సరం-1936, జ్యేష్ఠ -29

**29-**Jyeshta**, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి(ప్రొటెం) | ః | శ్రీ పతివాడ నారాయణ స్వామి నాయుడు |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

**(మొదటి  సమావేశము ః మొదటి రోజు )**

**గురువారం, జూన్ 19, 2014**

**సభ ఉ.గం.11.52ని. లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

# విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.11.52 ని.) | ..... | 5 |
| 2. | శాసనసభ  కార్యదర్శి (ఇన్‌చార్జ్) గారి ప్రకటన | ..... | 5 |
| 3. | స్పీకర్ (ప్రొటెం) గారి ప్రకటన | ..... | 6 |
| 4. | ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం | ..... | 6–20 |
| 5. | సంతాప తీర్మానాలు | ..... | 21–48 |
| 6. | సభ వాయిదా (సా.గం.6.46 ని.) | ..... | 48 |

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## FIRST SESSION OF FOURTEENTH LEGISLATIVE ASSEMBLY

### THURSDAY, 19TH JUNE 2014

* * *

**(The House assembled at 11.52 a.m.)**

(SRI PATIWADA NARAYANA SWAMY NAIDU, HON'BLE SPEAKER (PROTEM) IN THE CHAIR)

(Soon after the commencement of the House, the National Anthem was played)

*********

**SECRETARY** (I/C): I am to announce to the House that in exercise of the powers conferred by Clause (1) of Article 180 of the Constitution of India, the Governor of Andhra Pradesh appointed Sri Patiwada Narayana Swamy Naidu being a Member of the Andhra Pradesh Legislative Assembly, to perform the duties of the **Speaker *Pro tem*** of the Andhra Pradesh Legislative Assembly.

He is authorized under Article-188 of the Constitution of India to administer the Oath or Affirmation to the Members of the Fourteenth Legislative Assembly until a Member of the said Legislative Assembly is chosen to be the Speaker under Article-178 of the Constitution of India.

గౌరవ సభాపతి (ప్రొటెం): సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడిన పధ్నాల్గవ శాసన సభ యొక్క ప్రప్రథమ సమావేశాలకు మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాను. భారత రాజ్యాంగం లోని 188వ ఆర్టికల్‌ను అనుసరించి గౌరవ సభ్యులు తమ స్థానాలను స్వీకరించే ముందు ప్రమాణ స్వీకారం లేదా ప్రతిజ్ఞ చేసి సంతకం చేయవలసి ఉంటుంది. దానితో బాటు శాసన సభ నియమావళి లోని 5-A నియమం క్రింద ప్రమాణం చేయవలసి ఉంటుంది. సభ్యుల పేర్లను వరుసగా శాసన సభ కార్యద ర్శి గారు పిలుస్తారు. ముందుగా గౌరవ ముఖ్యమంత్రి అటు పిమ్మట ప్రధాన ప్రతిపక్ష నాయకులు, తదుపరి మంత్రుల పేర్లను పిలిచిన తరువాత అక్షర క్రమంలో ఇతర సభ్యుల పేర్లను పిలుస్తారు. కార్యదర్శి పేరును పిలవగానే ఆ సభ్యుడు/సభ్యురాలు తాను కూర్చున్న చోటు నుంచి కార్యదర్శి టేబుల్‌కు కుడి వైపు వెళ్లాలి. అక్కడ ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని దాఖలు చేయాలి. అక్కడ సభ్యులకు ప్రమాణము లేదా ప్రతిజ్ఞ కాగిత ప్రతిని అందచేస్తారు. సభాపతి స్థానానికి ప్రమాణ స్వీకారం చేయాలి. తరువాత సభ్యుడు/సభ్యురాలు సభాపతికి అభివాదము చేసి అక్కడ ఉన్న సభ్యుల పేర్ల పట్టికలో సంతకం చేసి తమ స్థానంలో కూర్చోవాలి.

ప్రస్తుతానికి సభ్యులకు స్థానాలను కేటాయించడం జరగలేదు. అందువలన సభ్యులు ఏ స్థానంలోనైనా ఆసీనులు కావచ్చు. సభాపతి ఎన్నిక తరువాత గౌరవ సభ్యులు ఆసీనులు కావలసిన క్రమాన్ని నిర్ణయిస్తారు.

## ఈ క్రింది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was Administered (Telugu/English) |
|---|---|---|---|
| 1 | Sri Nara Chandrababu Naidu<br>శ్రీ నారా చంద్రబాబు నాయుడు | Kuppam<br>కుప్పం | Telugu<br>తెలుగు |
| 2 | Sri Y.S.Jagan Mohan Reddy<br>శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి | Pulivendula<br>పులివెందుల | Telugu<br>తెలుగు |
| 3 | Sri K.E.Krishna Murthy<br>శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి | Pathikonda<br>పత్తికొండ | Telugu<br>తెలుగు |
| 4 | Sri Nimmakayala China Rajappa | Peddapuram | Telugu |

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was Administered (Telugu/English) |
|---|---|---|---|
| | శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప | పెద్దాపురం | తెలుగు |
| 5 | Sri Ch.Ayyanna Patrudu<br>శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు | Narsipatnam<br>నర్సీపట్నం | Telugu<br>తెలుగు |
| 6 | Sri Bojjala Gopala Krishna Reddy<br>శ్రీ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి | Sri Kalahasti<br>శ్రీకాళహస్తి | Telugu<br>తెలుగు |
| 7 | Sri Devineni Uma Maheswara Rao<br>శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు | Mailavaram<br>మైలవరం | Telugu<br>తెలుగు |
| 8 | Smt.Paritala Suneetha<br>శ్రీమతి పరిటాల సునీత | Raptadu<br>రాప్తాడు | Telugu<br>తెలుగు |
| 9 | Sri Prathipati Pulla Rao<br>శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు | Chilakaluripet<br>చిలకలూరిపేట | Telugu<br>తెలుగు |
| 10 | Dr.Kamineni Srinivas<br>డా.కామినేని శ్రీనివాస్ | Kaikaluru<br>కైకలూరు | English<br>ఇంగ్లీష్ |
| 11 | Sri Ganta Srinivasa Rao<br>శ్రీ గంటా శ్రీనివాస రావు | Bhimili<br>భీమిలి | Telugu<br>తెలుగు |
| | **Sri Palle Raghunadha Reddy**<br>శ్రీ పల్లె రఘునాథ రెడ్డి | **Not available (Administered oath at No.18)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 18లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 12 | Smt.Peethala Sujatha<br>శ్రీమతి పీతల సుజాత | Chintalapudi<br>చింతలపూడి | Telugu<br>తెలుగు |
| 13 | Sri Kinjarapu Achannaidu<br>శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు | Tekkali<br>టెక్కలి | Telugu<br>తెలుగు |
| 14 | Sri Sidda Raghava Rao<br>శ్రీ సిద్ధా రాఘవ రావు | Darsi<br>దర్శి | Telugu<br>తెలుగు |
| | **Smt.Kimidi Mrunalini**<br>శ్రీమతి కిమిడి మృణాళిని | **Not available (Administered oath at No.34)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 34లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 15 | Sri Kollu Ravindra<br>శ్రీ కొల్లు రవీంద్ర | Machilipatnam<br>మచిలీపట్నం | Telugu<br>తెలుగు |

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was Administered (Telugu/English) |
|---|---|---|---|
| 16 | Sri Ravela Kishore Babu<br>శ్రీ రావెల కిశోర్ బాబు | Prathipadu<br>ప్రత్తిపాడు | Telugu<br>తెలుగు |
| 17 | Sri Paidikondala Manikyala Rao<br>శ్రీ పైడికొండల మాణిక్యాల రావు | Tadepalligudem<br>తాడేపల్లిగూడెం | Telugu<br>తెలుగు |
| 18 | Sri Palle Raghunadha Reddy<br>శ్రీ పల్లె రఘునాథ రెడ్డి | Puttaparthy<br>పుట్టపర్తి | Telugu<br>తెలుగు |
| 19 | Smt.Pilli Anantha Lakshmi<br>శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి | Kakinada Rural<br>కాకినాడ రూరల్ | Telugu<br>తెలుగు |
| 20 | Smt.Gouru Charitha Reddy<br>శ్రీమతి గౌరు చరితా రెడ్డి | Panyam<br>పాణ్యం | Telugu<br>తెలుగు |
| 21 | Smt. Giddi Eshwari<br>శ్రీమతి గిడ్డి ఈశ్వరి | Paderu<br>పాడేరు | Telugu<br>తెలుగు |
| 22 | Smt.Viswasarayi Kalavathi<br>శ్రీమతి విశ్వాసరాయి కళావతి | Palakonda<br>పాలకొండ | Telugu<br>తెలుగు |
| 23 | Smt.Uppuleti Kalpana<br>శ్రీమతి ఉప్పులేటి కల్పన | Pamarru<br>పామర్రు | Telugu<br>తెలుగు |
| 24 | Smt.Gunda Lakshmi Devi<br>శ్రీమతి  గుండా లక్ష్మీదేవి | Srikakulam<br>శ్రీకాకుళం | Telugu<br>తెలుగు |
| 25 | Smt.Meesala Geetha<br>శ్రీమతి మీసాల గీత | Vizianagaram<br>విజయనగరం | Telugu<br>తెలుగు |
| 26 | Smt.Kolla Lalitha Kumari<br>శ్రీమతి కొల్లా లలిత కుమారి | Srungavarapukota<br>శృంగవరపుకోట | Telugu<br>తెలుగు |
| 27 | Smt.Pamula Pushpa Srivani<br>శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి | Kurupam<br>కురుపాం | Telugu<br>తెలుగు |
| 28 | Smt.Vantala Rajeshwari<br>శ్రీమతి వంతల రాజేశ్వరి | Rampachodavaram<br>రంపచోడవరం | Telugu<br>తెలుగు |
| 29 | Smt.R.K.Roja<br>శ్రీమతి ఆర్.కె.రోజా | Nagari<br>నగరి | Telugu<br>తెలుగు |
| 30 | Smt.D.A.Satya Prabha<br>శ్రీమతి డి.ఎ.సత్యప్రభ | Chittoor<br>చిత్తూరు | Telugu<br>తెలుగు |
| 31 | Smt.B.Yamini Bala<br>శ్రీమతి బి.యామినీబాల | Singanamala<br>సింగనమల | Telugu<br>తెలుగు |

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was Administered (Telugu/English) |
|---|---|---|---|
| 32 | Smt.VangalapudiAnitha<br>శ్రీమతి వంగలపూడి అనిత | Payakaraopet<br>పాయకరావు పేట | Telugu<br>తెలుగు |

| | | | |
|---|---|---|---|
| | **Sri G.V.Anjaneyulu**<br>శ్రీ జీ.వి. ఆంజనేయులు | Vinukonda<br>వినుకొండ | Not available |
| 33 | Sri Ch.Adinarayana Reddy<br>శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి | Jammalamadugu<br>జమ్మలమడుగు | Telugu<br>తెలుగు |
| 34 | Smt.Kimidi Mrunalini<br>శ్రీమతి కిమిడి మృణాళిని | Cheepurupalli<br>చీపురుపల్లి | Telugu<br>తెలుగు |
| 35 | Sri Talari Adithya<br>శ్రీ తలారి ఆదిత్య | Satyavedu<br>సత్యవేడు | Telugu<br>తెలుగు |
| 36 | Sri N.Amarnath Reddy<br>శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి | Palamaneru<br>పలమనేరు | Telugu<br>తెలుగు |
| 37 | Sri Amzath Basha Shaik Bepari<br>శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి | Kadapa<br>కడప | English<br>ఇంగ్లీష్ |
| 38 | Sri Nakka Ananda Babu<br>శ్రీ నక్కా ఆనంద బాబు | Vemuru<br>వేమూరు | Telugu<br>తెలుగు |
| 39 | Sri Aithabathula Ananda Rao<br>శ్రీ ఐతాబత్తుల ఆనంద రావు | Amalapuram<br>అమలాపురం | Telugu<br>తెలుగు |
| 40 | Sri P.Anil Kumar<br>శ్రీ పి.అనిల్ కుమార్ | Nellore City<br>నెల్లూరు సిటి | Telugu<br>తెలుగు |
| 41 | Dr.K.Appala Naidu<br>డా.కె. అప్పల నాయుడు | Gajapathinagaram<br>గజపతినగరం | Telugu<br>తెలుగు |
| 42 | Sri Bendalam shok<br>శ్రీ బెందళం అశోక్ | Ichapuram<br>ఇచ్ఛాపురం | Telugu<br>తెలుగు |
| 43 | Sri Muthumula Ashok Reddy<br>శ్రీ ముతుముల అశోక్ రెడ్డి | Giddalur<br>గిద్దలూరు | Telugu<br>తెలుగు |
| 44 | Sri Kadiri Babu Rao<br>శ్రీ కదిరి బాబు రావు | Kanigiri<br>కనిగిరి | Telugu<br>తెలుగు |

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం) : గౌరవసభ్యులందరికీ శాసనసభ ఆవరణలోని సభ్యుల లాంజ్‌లో ఈ రోజు లంచ్ ఏర్పాటుచేయడమైనది. కాబట్టి మీరందరూ విందు ఆరగించి ఇళ్లకు వెళ్లాలని కోరుతున్నాను.

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was Administered (Telugu/ English) |
|---|---|---|---|
| 45 | Sri Nandamuri Balakrishna<br>శ్రీ నందమూరి బాలకృష్ణ | Hindupur<br>హిందూపూర్ | Telugu<br>తెలుగు |
| 46 | Sri Y Balanagireddy<br>శ్రీ వై.బాలనాగి రెడ్డి | Mantralayam<br>మంత్రాలయం | Telugu<br>తెలుగు |
| 47 | Sri Chevireddy Bhaskar Reddy<br>శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి | Chandragiri<br>చంద్రగిరి | Telugu<br>తెలుగు |
| 48 | Sri Gorantla Butchaiah Chowdary<br>శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి | Rajamundry Rural<br>రాజమండ్రి రూరల్ | Telugu<br>తెలుగు |
| 49 | Sri Mandali Buddha Prasad<br>శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ | Avanigadda<br>అవనిగడ్డ | Telugu<br>తెలుగు |
| 50 | Sri Attar Chand Basha<br>శ్రీ అత్తర్ చాంద్ బాషా | Kadiri<br>కదిరి | Telugu<br>తెలుగు |
| | **Bobbili Chiranjeevulu**<br>శ్రీ బొబ్బిలి చిరంజీవులు | **Not available (Administered oath at No.167)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 167లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 51 | Sri David Raju Palaparthi<br>శ్రీ డేవిడ్ రాజు పాలపర్తి | Yerragondapalem<br>ఎర్రగొండపాలెం | Telugu<br>తెలుగు |
| 52 | Sri K. Eeranna<br>శ్రీ కె. ఈరన్న | Madakasira<br>మడకశిర | Telugu<br>తెలుగు |
| 53 | Sri Vasupalli Ganesh Kumar<br>శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ | Visakhapatnam South<br>విశాఖపట్నం సౌత్ | Telugu<br>తెలుగు |
| 54 | Sri Mekapati Goutham Reddy<br>శ్రీ మేకపాటి గౌతం రెడ్డి | Atmakur<br>ఆత్మకూర్ | English<br>ఇంగ్లీష్ |
| 55 | Sri Kakani Govardhan Reddy<br>శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి | Sarvepalli<br>సర్వేపల్లి | Telugu<br>తెలుగు |
| 56 | Sri Peela Govinda Satyanarayana<br>శ్రీ పీల గోవింద సత్యనారాయణ | Anakapalli<br>అనకాపల్లి | Telugu<br>తెలుగు |

| | | | |
|---|---|---|---|
| 57 | Sri Vunnam Hanumantharaya Chowdary<br>శ్రీ వున్నం హనుమంతరాయ చౌదరి | Kalyandurg<br>కళ్యాణదుర్గ్ | Telugu<br>తెలుగు |
| 58 | Sri Isaiah Yakkaladevi<br>శ్రీ ఐజయ్య ఎక్కలదేవి | Nandikotkur<br>నందికొట్కూర్ | Telugu<br>తెలుగు |
| 59 | Sri Chirla Jaggireddy<br>శ్రీ చిర్ల జగ్గిరెడ్డి | Kothapeta<br>కొత్తపేట | Telugu<br>తెలుగు |
| 60 | Sri Jaleel Khan<br>శ్రీ జలీల్ ఖాన్ | Vijaywada West<br>విజయవాడ వెస్ట్ | Telugu<br>తెలుగు |
| 61 | Sri Damacharla JanardhanaRao<br>శ్రీ దామచర్ల జనార్ధన్ రావు | Ongole<br>ఒంగోల్ | Telugu<br>తెలుగు |
| 62 | Sri Janardhana Reddy B.C.<br>శ్రీ జనార్ధన్ రెడ్డి బి.సి. | Banaganapalle<br>బనగానపల్లె | Telugu<br>తెలుగు |
| 63 | Dr.B.Jayanageswara Reddy<br>డా.బి.జయనాగేశ్వర రెడ్డి | Yemmiganur<br>ఎమ్మిగనూర్ | Telugu<br>తెలుగు |
| 64 | Sri Kothapalli Samuel Jawahar<br>శ్రీ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ | Kovvur<br>కొవ్వూర్ | Telugu<br>తెలుగు |
| 65 | Sri Gummanur Jaya Ram<br>శ్రీ గుమ్మనూర్ జయరాం | Alur<br>ఆలూర్ | Telugu<br>తెలుగు |
| 66 | Sri Thiriveedi Jayaramulu<br>శ్రీ తిరివీధి జయరాములు | Badvel<br>బద్వేల్ | Telugu<br>తెలుగు |
| 67 | Sri R. Jithendra Goud<br>శ్రీ ఆర్ జితేంద్ర గౌడ్ | Guntakal<br>గుంతకల్ | Telugu<br>తెలుగు |
| 68 | Sri V.Jogeswara Rao<br>శ్రీ వి.జోగేశ్వర రావు | Mandapeta<br>మండపేట | Telugu<br>తెలుగు |
| 69 | Sri Kambala Jogulu<br>శ్రీ కంబాల జోగులు | Rajam<br>రాజం | Telugu<br>తెలుగు |
| 70 | Sri Kimidi KalaVenkata Rao<br>శ్రీ కిమిడి కళా వెంకట రావు | Etcherla<br>ఎట్చర్ల | Telugu<br>తెలుగు |
| 71 | Sri Badeti Kota Rama rao<br>శ్రీ బడేటి కోటా రామారావు | Eluru<br>ఏలూరు | Telugu<br>తెలుగు |
| | **Sri Amanchi Krishna Mohan**<br>శ్రీ ఆమంచి కృష్ణమోహన్ | **Not Available (Administered oath at S.No.73)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 73లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 72 | Sri Bandaru Madhava Naidu | Narasapuram | Telugu |

| | | | |
|---|---|---|---|
| | శ్రీ బండారు మాధవ నాయుడు | నరసాపురం | తెలుగు |

MR. SPEAKER (*PRO TEM*): The House is now adjourned for lunch break for half-an- hour.

(The House then adjourned at 1.26 P.M for Lunch break for half-an-hour)

*** * ***

**భోజన విరామానంతరం తిరిగి సభ మధ్యాహ్నం గం.2.10 ని.లకు సమావేశమైనది.**

**గౌరవ స్పీకర్ (ప్రొటెమ్) గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.**

* * *

మిస్టర్  స్పీకర్ (ప్రొటెమ్):శాసన సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం కొనసాగుతోంది.

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was administered (Telugu/ English) |
|---|---|---|---|
| 73. | Sri Amanchi Krishna Mohan<br>శ్రీ ఆమంచి కృష్ణమోహన్ | Chirala<br>చీరాల | Telugu<br>తెలుగు |
| | **Sri M.Mani Gandhi**<br>శ్రీ ఎం.మణి గాంధి | **Not Available. (Administered Oath at Sl.No. 77)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 77లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| | **Sri S.V.Mohan Reddy**<br>శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి | **Not Available. (Administered Oath at Sl.No. 76)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 76లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 74. | Sri Mohammad Mustafa Shaik<br>శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ | Guntur (East)<br>గుంటూరు (ఈస్ట్) | Telugu<br>తెలుగు |
| 75. | Sri Budi Muthyala Naidu<br>శ్రీ బూది ముత్యాల నాయుడు | Madugula<br>మాడుగుల | Telugu<br>తెలుగు |
| 76 | Sri S.V.Mohan Reddy<br>శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి | Kurnool<br>కర్నూల్ | Telugu<br>తెలుగు |
| 77. | Sri  M.Mani Gandhi<br>శ్రీ ఎం.మణి గాంధి | Kodumur<br>కోడుమూర్ | Telugu<br>తెలుగు |
| 78. | Sri P.G.V.R.Naidu<br>శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు | Visakhapatnam(West)<br>విశాఖపట్నం (వెస్ట్) | Telugu<br>తెలుగు |
| 79. | Sri Bhuma Nagi Reddy<br>శ్రీ భూమా నాగిరెడ్డి | Nandyal<br>నంద్యాల | Telugu<br>తెలుగు |
| 80. | Sri  Pulaparty Narayana Murty<br>శ్రీ పులపర్తి నారాయణ మూర్తి | Gannavaram<br>పి.గన్నవరం | Telugu<br>తెలుగు |

| | | | |
|---|---|---|---|
| 81. | Sri Dulipalla Narendra Kumar<br>శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ | Ponnuru<br>పొన్నూరు | Telugu |
| | **Sri Jyothula Nehru**<br>శ్రీ జ్యోతుల నెహ్రూ | **Not Available (Administered Oath at Sl.No. 1 on 20-06-2014)** ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల 20-06-2014 తేదీన క్రమ సంఖ్య 1లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 82. | Sri B.K.Partha Sarathi<br>శ్రీ బి.కె.పార్థసారథి | Penukonda<br>పెనుకొండ | Telugu<br>తెలుగు |
| 83. | Sri Chintamaneni Prabhakar<br>శ్రీ చింతమనేని ప్రభాకర్ | Denduluru<br>దెందులూరు | Telugu<br>తెలుగు |
| 84. | Sri V.Prabhakar Chowdary<br>శ్రీ వి. ప్రభాకర్ చౌదరి | Anantapur<br>అనంతపూర్ | Telugu<br>తెలుగు |
| 85. | Sri J.C.Prabhakar Reddy<br>శ్రీ జే.సి.ప్రభాకర్ రెడ్డి | Tadipatri<br>తాడిపత్రి | Telugu<br>తెలుగు |
| 86. | Sri Bode Prasad<br>శ్రీ బోడె ప్రసాద్ | Penamaluru<br>పెనమలూరు | Telugu<br>తెలుగు |
| 87 | Sri Ramireddy Pratap Kumar Reddy<br>శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి | Kavali<br>కావలి | Telugu<br>తెలుగు |
| 88. | Sri Arimelli Radha Krishna<br>శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ | Tanuku<br>తణుకు | Telugu<br>తెలుగు |
| 89. | Sri Kona Raghupathi<br>శ్రీ కోన రఘుపతి | Bapatla<br>బాపట్ల | Telugu<br>తెలుగు |
| 90. | Sri Settipalli Raghurami Reddy<br>శ్రీ సెట్టిపల్లి రఘురామి రెడ్డి | Mydukuru<br>మైదుకూరు | Telugu<br>తెలుగు |
| 91. | Sri Dadisetti Ramalingaeswa Rao (Raja)<br>శ్రీ దాడిసెట్టి రామలింగేశ్వర రావు (రాజ) | Tuni<br>తుని | Telugu<br>తెలుగు |
| 92. | Sri Sriram Rajagopal<br>శ్రీ శ్రీరాం రాజగోపాల్ | Jaggaiahpeta<br>జగ్గయ్యపేట | Telugu<br>తెలుగు |
| 93. | Sri Peedika Rajannadora<br>శ్రీ పీడిక రాజన్నదొర | Saluru<br>సాలూరు | Telugu<br>తెలుగు |

| | | | |
|---|---|---|---|
| 94. | Sri Budda Rajasekhar Reddy<br>శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి | Srisailam<br>శ్రీశైలం | Telugu<br>తెలుగు |
| 95. | Sri Alapati Rajendra Kumar<br>శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ | Tenali<br>తెనాలి | Telugu<br>తెలుగు |
| 96. | Sri Buggana Rajendranath Reddy<br>శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి | Dhone<br>డోన్ | Telugu<br>తెలుగు |
| 97. | Sri Kokkiligadda Rakshana Nidhi<br>శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి | Tiruvuru<br>తిరువూరు | Telugu<br>తెలుగు |
| 98 | Sri Kurugondla Ramakrishna<br>శ్రీ కురుగొండ్ల రామకృష్ణ | Venkatagiri<br>వెంకటగిరి | Telugu<br>తెలుగు |
| 99 | Sri Velagapudi Ramakrishna Babu<br>శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు | Visakhapatnam East<br>విశాఖపట్నం ఈస్ట్ | Telugu<br>తెలుగు |
| 100 | Sri Nallamilli Ramakrishna Reddy<br>శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి | Anaparthi<br>అనపర్తి | Telugu<br>తెలుగు |
| 101 | Sri Pinnelli Ramakrishna Reddy<br>శ్రీ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి | Macherla<br>మాచర్ల | Telugu<br>తెలుగు |
| 102 | Sri Gadde Ramamohan<br>శ్రీ గద్దె రామ మోహన్ | Vijayawada East<br>విజయవాడ ఈస్ట్ | Telugu<br>తెలుగు |
| 103 | Dr.Nimmala Ramanaidu<br>డా. నిమ్మల రామానాయుడు | Palakollu<br>పాలకొల్లు | Telugu<br>తెలుగు |
| 104 | Sri Pothula Rama Rao<br>శ్రీ పోతుల రామారావు | Kandukuru<br>కందుకూరు | Telugu<br>తెలుగు |
| 105 | Sri Baggu Ramana Murthy<br>శ్రీ బగ్గు రమణమూర్తి | Narsannapeta<br>నరసన్నపేట | Telugu<br>తెలుగు |
| | **Sri Chintala Ramachandra Reddy**<br>శ్రీ చింతల రామచంద్రా రెడ్డి | **Not available (Administered oath at No.121)**<br>ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల క్రమ సంఖ్య 121లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| 106 | Sri Peddireddigari Ramachandra Reddy<br>శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి | Punganuru<br>పుంగనూరు | English<br>ఇంగ్లీష్ |
| 107 | Sri Alla Ramakrishna Reddy | Mangalagiri | Telugu |

| | | | |
|---|---|---|---|
| | ఆళ్ల రామకృష్ణా రెడ్డి | మంగళగిరి | తెలుగు |
| 108 | Sri Pulaparthi Ramanjaneyulu (Anjibabu)<br>శ్రీ పులపర్తి రామాంజనేయులు | Bheemavaram<br>భీమవరం | Telugu<br>తెలుగు |
| 109 | Sri Panchakarla Ramesh Babu<br>శ్రీ పంచకర్ల రమేశ్ బాబు | Yelamanchili<br>ఎలమంచిలి | Telugu<br>తెలుగు |
| 110 | Sri Gottipati Ravi Kumar<br>శ్రీ గొట్టిపాటి రవి కుమార్ | Addinki<br>అద్ధంకి | Telugu<br>తెలుగు |
| 111 | Sri Koona Ravi Kumar<br>శ్రీ కూన రవి కుమార్ | Amadalavalasa<br>ఆముదాలవలస | Telugu<br>తెలుగు |
| | **Sri Pochimareddy Ravindranath Reddy**<br>శ్రీ పోచిమరెడ్డి రవీంద్ర రెడ్డి | **Not Available (Administered Oath at Sl.No. 2 on 20-06-2014)** ఆ సమయంలో అందుబాటులో లేనందువల్ల 20-06-2014 తేదీన క్రమ సంఖ్య 2లో ప్రమాణస్వీకారం చేశారు. | |
| | **Sri Y.Sai Prasad Reddy**<br>శ్రీ వై. సాయిప్రసాద్ రెడ్డి | **Adoni**<br>ఆదోని | **Not Available** |
| 112 | Sri Yeluri Sambasiva Rao<br>శ్రీ ఏలూరి సాంబశివ రావు | Parchooru<br>పర్చూరు | Telugu<br>తెలుగు |
| 113 | Sri Kiliveti Sanjeevaiah<br>శ్రీ కిలివేటి సంజీవయ్య | Sullurpeta<br>సూళ్ళూరుపేట | Telugu<br>తెలుగు |
| 114 | Sri Kidari Sarveshwar Rao<br>శ్రీ కిడారి సర్వేశ్వర్ రావు | Araku Valley<br>అరకు వ్యాలీ | Telugu<br>తెలుగు |
| 115 | Sri Pithani Satyanarayana<br>శ్రీ పితాని సత్యనారాయణ | Achanta<br>ఆచంట | Telugu<br>తెలుగు |
| 116 | Sri Anagani Satya Prasad<br>శ్రీ అనగాని సత్యప్రసాద్ | Repalle<br>రేపల్లె | English<br>ఇంగ్లీష్ |
| 117 | Dr.Akula Satyanarayana<br>డా. ఆకుల సత్యనారాయణ | Rajahmundry City<br>రాజమండ్రి సిటి | Telugu<br>తెలుగు |
| | **Sri Bandaru Satyanarayana Murthy**<br>శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి | Pendurthi<br>పెందుర్తి | **Not Available** |
| 118 | Sri Burugupalli Sesha Rao<br>శ్రీ బురుగుపల్లి శేషారావు | Nidadhavolu<br>నిడదవోలు | Telugu<br>తెలుగు |
| 119 | Sri G. Shankar | Thamballapalle | Telugu |

| | | | |
|---|---|---|---|
| | శ్రీ జి.శంకర్ | తంబళ్లపల్లె | తెలుగు |
| 120 | Dr. Kodela Siva Prasada Rao<br>డా. కోడెల శివ ప్రసాద్ రావు | Sattenapalli<br>సత్తెనపల్లి | Telugu<br>తెలుగు |
| 121 | Sri Chinthala Ramachandra Reddy<br>శ్రీ చింతల రామచంద్రా రెడ్డి | Pileru<br>పీలేరు | Telugu<br>తెలుగు |
| 122 | Sri Rachamallu Siva Prasad Reddy<br>శ్రీ రాజమల్లు శివ ప్రసాద్ రెడ్డి | Proddatur<br>ప్రొద్దుటూర్ | Telugu<br>తెలుగు |
| 123 | Sri Vetukuri Venkata Siva Rama Raju<br>(Kalavapudi Siva)<br>శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు<br>(కలవపూడి శివ) | Undi<br>ఉండి | Telugu<br>తెలుగు |
| 124 | Sri K. Narayanaswamy<br>శ్రీ కె.నారాయణస్వామి | Gangadhara Nellore<br>గంగాధర నెల్లూరు | Telugu<br>తెలుగు |
| 125 | Sri Tenali sravana kumar<br>శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ | Tadikonda<br>తాడికొండ | Telugu<br>తెలుగు |
| 126 | Sri Koramutla Sreenivasulu<br>శ్రీ కొరముట్ల శ్రీనివాసులు | Kodur<br>కోడూర్ | Telugu<br>తెలుగు |
| 127 | Sri Kalava Srinivasulu<br>శ్రీ కాలవ శ్రీనివాసులు | Rayadurg<br>రాయదుర్గం | Telugu<br>తెలుగు |
| 128 | Dr. Dola Sree Bala Veeranjaneya Swamy<br>డా. డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి | Kondapi<br>కొండాపి | Telugu<br>తెలుగు |
| 129 | Sri Kodali Sri Venkateswara Rao (Nani)<br>శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) | Gudivada<br>గుడివాడ | Telugu<br>తెలుగు |
| 130 | Sri Kommalapati Sridhar<br>శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ | Pedakurapadu<br>పెదకూరపాడు | Telugu<br>తెలుగు |

| | | | |
|---|---|---|---|
| 131 | Sri Kotamreddy Sridhar Reddy<br>శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి | Nellore Rural<br>నెల్లూరు రూరల్ | Telugu<br>తెలుగు |
| 132 | Sri Gadikota Srikanth Reddy<br>శ్రీ గడికోట శ్రీధర్ రెడ్డి | Rayachoti<br>రాయచోటి | Telugu<br>తెలుగు |
| 133 | Dr. Gopireddy Srinivasa Reddy<br>డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి | Narasaraopet<br>నరసరావుపేట | Telugu<br>తెలుగు |
| 134 | Sri Yarapathineni Srinivasa Rao<br>శ్రీ ఎరపతినేని శ్రీనివాస రావు | Gurazala<br>గురజాల | Telugu<br>తెలుగు |
| 135 | Sri Modiyam Srinivasa Rao<br>శ్రీ మొడియం శ్రీనివాస రావు | Polavaram<br>పోలవరం | Telugu<br>తెలుగు |
| 136 | Sri Palla Srinivas Rao<br>శ్రీ పల్లా శ్రీనివాస రావు | Gajuwaka<br>గాజువాక | English<br>ఇంగ్లీష్ |
| 137 | Sri Polamreddy Srinivasulu Reddy<br>శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి | Kovur<br>కోవూర్ | Telugu<br>తెలుగు |
| 138 | Sri Datla Subba Raju<br>శ్రీ దాట్ల సుబ్బరాజు | Mummidivaram<br>ముమ్మిడివరం | Telugu<br>తెలుగు |
| 139 | Sri Varupula Subbarao<br>శ్రీ వరుపుల సుబ్బారావు | Prathipadu<br>ప్రత్తిపాడు | Telugu<br>తెలుగు |
| 140 | Sri M. Sunil kumar<br>శ్రీ ఎం.సునీల్ కుమార్ | Puthalapattu<br>పూతలపట్టు | Telugu<br>తెలుగు |
| 141 | Sri Pasim Sunil Kumar<br>శ్రీ పాసిం సునీల్ కుమార్ | Gudur<br>గూడూర్ | Telugu<br>తెలుగు |
| 142 | Dr. Audimulapu Suresh<br>డా. ఆదిమూలపు సురేష్ | Santhanuthalapadu<br>సంతనూతలపాడు | English<br>ఇంగ్లీష్ |
| 143 | Sri Kalidindi Surya Naga Sanyasi Raju<br>శ్రీ కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు | Chodavaram<br>చోడవరం | Telugu<br>తెలుగు |
| 144 | Sri Gollapalli Surya Rao<br>శ్రీ గొల్లపల్లి సూర్యారావు | Razole<br>రాజోలు | Telugu<br>తెలుగు |
| 145 | Sri Gonugguntla Suryanarayana<br>శ్రీ గొనుగుంట్ల సూర్యనారాయణ | Dharmavaram<br>ధర్మవరం | Telugu<br>తెలుగు |
| | **Sri Gouthu. Syam Sunder** | Palasa | **Not available** |

| | | | |
|---|---|---|---|
| | **Sivaji**<br>శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి | పలాస | |
| 146 | Sri Thota Trimurthulu<br>శ్రీ తోట త్రిమూర్తులు | Ramachandrapuram<br>రామచంద్రాపురం | Telugu<br>తెలుగు |
| 147 | Dr. Desai Thippa Reddy<br>డా. దేశాయ్ తిప్పారెడ్డి | Madanapalle<br>మదనపల్లి | Telugu<br>తెలుగు |
| 148 | Sri Bonda Umamaheswara Rao<br>శ్రీ బొండా ఉమామహేశ్వర రావు | Vijayawada central<br>విజయవాడ సెంట్రల్ | Telugu<br>తెలుగు |
| 149 | Sri Vallabhaneni Vamsi Mohan<br>శ్రీ వల్లభనేని వంశీ మోహన్ | Gannavaram<br>గన్నవరం | Telugu<br>తెలుగు |
| 150 | Sri S.V.S.N. Varma<br>శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ | Pithapuram<br>పిఠాపురం | Telugu<br>తెలుగు |
| 151 | Sri Ganni Veeranjaneyulu<br>శ్రీ గన్ని వీరాంజనేయులు | Unguturu<br>ఉంగుటూరు | Telugu<br>తెలుగు |
| 152 | Sri Janke Venkata Reddy<br>శ్రీ జంకె వెంకట రెడ్డి | Markapuram<br>మార్కాపురం | Telugu<br>తెలుగు |
| 153 | Sri Meda Venkata Mallikarjuna Reddy<br>శ్రీ మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి | Rajampet<br>రాజంపేట | Telugu<br>తెలుగు |
| 154 | Sri Meka Venkata Pratap Apparao<br>శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు | Nuzvid<br>నూజివీడు | Telugu<br>తెలుగు |
| 155 | Sri Bollineni Venkata Ramarao<br>శ్రీ బొల్లినేని వెంకట రామారావు | Udayagiri<br>ఉదయగిరి | Telugu<br>తెలుగు |

MR.SPEAKER (PRO TEM) : The House is adjourned for half an hour for Tea Break.

(The House then adjourned at 3.51pm for Tea Break for half an hour)

**స్వల్ప విరామానంతరం సభ సాయంత్రం గం.4.41 నిమిషాలకు తిరిగి సమావేశమైంది.**

స్పీకర్ (ప్రొటెం) ః ఇప్పుడు మిగిలిన సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు.

| Sl.No. | Name of the Member | Name of the Constituency | Language in which Oath was taken (Telugu/ English) |
|---|---|---|---|
| 156 | Sri. Kagitha Venkata Rao<br>శ్రీ కాగిత వెంకట రావు | Pedana<br>పెడన | Telugu<br>తెలుగు |
| 157 | Sri. Ravu Venkata Sujay Krishna Ranga Rao<br>శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు | Bobbili<br>బొబ్బిలి | Telugu<br>తెలుగు |
| 158 | Sri. M. Venkataramana<br>శ్రీ ఎం.వెంకటరమణ | Tirupati<br>తిరుపతి | Telugu<br>తెలుగు |
| 159 | Sri. Kalamata Venkata Ramana Murthy<br>శ్రీ కలమట వెంకట రమణ మూర్తి | Pathapatnam<br>పాతపట్నం | Telugu<br>తెలుగు |
| 160 | Sri. Pendurthi Venkatesh<br>శ్రీ పెందుర్తి వెంకటేశ్ | Rajanagaram<br>రాజనగరం | Telugu<br>తెలుగు |
| 161 | Sri. Muppidi Venkateswara Rao<br>శ్రీ ముప్పిడి వెంకటేశ్వర రావు | Gopalapuram<br>గోపాలపురం | Telugu<br>తెలుగు |
| 162 | Sri. Vanamadi Venkateswara Rao<br>శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు | Kakinada City<br>కాకినాడ సిటి | Telugu<br>తెలుగు |
| 163 | Sri. Modugula Venu Gopala Reddy<br>శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి | Guntur West<br>గుంటూరు వెస్ట్ | Telugu<br>తెలుగు |
| 164 | Sri. Penmetsa Vishnu Kumar Raju<br>శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు | Visakhapatnam North<br>విశాఖపట్నం నార్త్ | Telugu<br>తెలుగు |
| 165 | Sri. Y. Visweswara Reddy<br>శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి | Uravakonda<br>ఉరవకొండ | Telugu<br>తెలుగు |
| 166 | Sri. Pulaparty Narayana Murty<br>శ్రీ పులపర్తి నారాయణ మూర్తి | Gannavaram<br>గన్నవరం | Telugu<br>తెలుగు |
| 167 | Sri. Bobbili Chiranjeevulu<br>శ్రీ బొబ్బిలి చిరంజీవులు | Parvathipuram<br>పార్వతీపురం | Telugu<br>తెలుగు |

**స్పీకర్ (ప్రొటెం) : గౌరవ ముఖ్యమంత్రి గారు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు.**

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ తంగిరాల ప్రభాకర రావు మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.**

అధ్యక్షా, ఒక్కొక్కసారి విధి చాలా బలీయమైనది. శ్రీ తంగిరాల ప్రభాకర రావు గారు ఒక సాధారణ కుటుంబంలో కృష్ణా జిల్లాలో పుట్టి, శాసనసభకు ఎన్నికైన తరువాత మనందరితో కలిసి ఈ రోజు ప్రమాణస్వీకారం చేయాల్సిన వ్యక్తి రెండు రోజుల ముందు చనిపోవడం చాలా బాధకరమైనది. నందిగామ నియోజకవర్గ పరిధిలోని కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో మే 1, 1952లో షడ్రక్, సుందరమ్మ దంపతులకు వారు జన్మించారు. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. ఒక సాధారణ దళిత కుటుంబంలో పుట్టిన వ్యక్తి, అంచెలంచెలుగా ఎదిగి న్యాయవాదిగా పనిచేశారు. మంచి పేరు తెచ్చుకున్నారు. మండలాధ్యక్షునిగా, జెడ్‌పీటీసీ సభ్యునిగా పనిచేయడం, రెండుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. నీతికి, నిజాయితీకి మారుపేరు శ్రీ తంగిరాల ప్రభాకర రావు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై విరుచుకుపడే మనస్తత్వం. మొన్ననే సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారితో కలిసి పులిచింతల, మున్నేరు ప్రాజెక్టులను సందర్శించారు. వారు చనిపోయిన తరువాత పరామర్శించడానికి వెళ్ళినపుడు అక్కడ ఉండే వారు 'మున్నేరు ప్రాజెక్టులో నిధులు వృధా అయ్యాయని, దానిపై చాలా ఆవేశపడ్డారని' చెప్పడం జరిగింది. నేను కూడా చూశాను, ఎక్కడ అవినీతి జరిగినా, అన్యాయం జరిగినా సహించేవాడు కాదు. తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని అభిమానం, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి. ఒక సామాన్య కార్యకర్తగా, తను ఎమ్మెల్యేగా ఉన్న అందరితో కలుపుగోలుతనంగా ఉంటూ, ప్రజా సమస్యపై పోరాడారు. దళిత నాయకుడిగా చెరగని ముద్రవేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ నిధుల మళ్ళింపుకు వ్యతిరేకంగా అనేకసార్లు పోరాటాలు చేశారు. నందిగామ నియోజకవర్గానికి ఎనలేని సేవలందించి ఒక మంచి నాయకుడిగా పేరుపొందారు. ఈ రోజు అతని మరణం, ఆ జిల్లాకు, నియోజకవర్గానికి, తెలుగుదేశం పార్టీకి ఎనలేని లోటు. ఒక కుటుంబ సభ్యున్ని కోల్పోయినందుకు చాలా బాధపడుతున్నాం. నేను కుప్పం నియోజకవర్గానికి వెళుతుంటే ఈ మరణ వార్త తెలిసి జీర్ణించుకోలేకపోయాను. ఇలాంటివి జరిగినపుడు వారి నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుపోవాలే తప్ప వేరే మార్గం లేదు. ఆయన స్ఫూర్తి ముందు తరాలకు తెలిసేవిధంగా ఆ జిల్లాకు ఆయన పేరు

పెట్టాలని ఆలోచిస్తాం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతునికి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, శ్రీ తంగిరాల ప్రభాకర రావు గారు నందిగామ నుంచి రెండుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికవడమే కాకుండా 1982 మార్చి 29న శ్రీ నందమూరి రామారావు పార్టీ పెట్టినప్పటి నుంచి కూడా దాదాపు 32 సంవత్సరాలకు పైగా కార్యకర్తగా, నాయకుడిగా పార్టీకి సేవలందించారు. మొట్టమొదటి ఎంపీపీగా ఎంపిక కావడం, మండలాధ్యక్షునిగా పనిచేసి, తరువాత జెడ్‌పీటీసీగాఎన్నికయ్యారు. నా సోదరుడి శ్రీ దేవినేని వెంకటరమణ మంత్రివర్యులుగా ఉన్నప్పుడు 5 సంవత్సరాలు ఆయనతో కలిసి పనిచేయడం, ఆ తరువాత నేను పది సంవత్సరాలు నందిగామ శాసనసభ్యునిగా ఉన్నప్పుడు నాతో కలిసి పనిచేయడం, దాదాపు 20 సంవత్సరాలు వారితో వారి కుటుంబంతో అనుబంధం ఉంది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో నందిగామ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు కావడంతో తరువాత ఆ నియోజకవర్గం నుంచి రెండుసార్లు గెలుపొందారు.

పేద దళిత కుటుంబంలో పుట్టి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి బీఏ పట్టా, నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ పట్టా పొందడమే కాకుండా శాసనసభ్యునిగా ఉంటూ ఎల్‌ఎల్‌ఎం పరీక్షలు రాసి ఉత్తీర్ణుడు కావడం, మొన్నటి ఎన్నికలలో దాదాపు 5,670 మెజారిటీతో గెలుపొందడం గొప్ప విషయం.

ఇటువంటి వారి నీతి, నిజాయితి చూసి శాసనసభ్యులుగా పోటీచేయాలనుకునే వారు పార్టీ ఆఫీసుల చుట్టూ తిరిగి టికెట్ అడిగే పనిలేకుండా పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆయన ఇంటికే 'బీ' ఫాంను పంపించారు. ఆ విధంగా అన్ని విధాలుగా ఆయనను శాసనసభ్యునిగా ఎన్నుకోడానికి సహకరించారు. ఈ రోజు మనతోపాటు ప్రమాణస్వీకారం చేయాల్సిన వ్యక్తి మన మధ్య లేరంటే నమ్మలేకపోతున్నాం. కృష్ణా జిల్లా, పరిటాలలో కోహినూర్ వజ్రం దొరికింది, మా కంచికచర్ల మండలానికి అంత చరిత్ర ఉంది. అటువంటి కోహినూర్ వజ్రం లాంటివాడు శ్రీ తంగిరాల ప్రభాకర రావు. నియోజకవర్గంలో ఎంతో మంచిగా ఉంటూ ఒక్క తప్పుడు కేసు కూడ నమోదవకుండా, ప్రతిపక్షంలో ఉంటూ కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాల కోసం అధికార యంత్రాగంపై ఒత్తిడి తీసుకురావడంతోపాటు ప్రజా పోరాటాలలో ముందుండే వారు. మొన్న పులిచింతల, మున్నేరు ప్రాజెక్టులను సందర్శించినపుడు జలయజ్ఞంలో దాదాపు రూ.50 కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. అక్కడున్న రైతాంగం నీరు అడుగుతున్నారని, కాలువలు బాగా లేవని, చాలా

బాధ పడి అక్కడి రైతులతో మమేకమయ్యారు. ఆయన చిట్టచివరి కోరికగా, ఆయన గుర్తుండే విధంగా, జిల్లా గర్వపడే వ్యక్తి, దళిత నాయకుడిగా, రైతు పక్షపాతిగా ఎంతో పేరు ప్రఖ్యాతులున్న ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె రామమోహన్‌: అధ్యక్షా, శ్రీ తంగిరాల ప్రభాకర రావు గారు మా జిల్లాలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు. సాధారణంగా ఎవరు మరణించినా వారి గురించి మంచిగా చెప్పుకుంటాం. కాని శ్రీ తంగిరాల ప్రభాకర రావు విషయంలో అనేకమైన సంఘటనలు చెప్పుకోవాల్సి ఉన్నాయి. ఆయనను జెడ్‌పీటీసీగా పార్టీ నిర్ణయించి నామినేషన్ వేయమన్నప్పుడు, ఆయన పెద్ద ఊరేగింపుతో నామినేషన్ వేయడానికి వెళుతున్న సమయంలో, మరలా పార్టీ నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఒక దళిత మహిళకు రిజర్వ్ అవడం వలన ఆమెను ఆ మండలంలో కంటెస్ట్ చేస్తే మంచిదని పార్టీ భావించి ఆయనకు ఒక మెసేజ్ ఇవ్వగానే, ఆయన నామినేషన్ బదులుగా ఆమె నామినేషన్ పత్రాలు వేయించి గెలిపించిన ఘనమైన చరిత్ర కలిగిన వారు శ్రీ తంగిరాల ప్రభాకర రావు. నిత్యం పేదవారికి అందుబాటులో ఉండే విధంగా, ఏ మాత్రం ఫీజులు తీసుకోకుండా ఆయన లాయరు వృత్తిని కొనసాగించారు. మాకు, పార్టీకి ఆయన లేని లోటు తీరనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.

డా.కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, ఒక దళిత నాయకుడిగా పేద కుటుంబంలో పుట్టి, తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తగా, అంచెలంచెలుగా ఎదిగిన నందిగామ నియోజకవర్గం నుంచి రెండవసారి శాసనసభకు ఎన్నికై ప్రమాణస్వీకారం చేయకుండానే శ్రీ తంగిరాల ప్రభాకర రావు మరణించడం చాలా దురదృష్టకరం. వారు శ్రీ దేవినేని రమణ, శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు గార్లతో సన్నిహితంగా పనిచేసిన వ్యక్తి. ప్రారంభంలో కార్యకర్తగా ఉన్నా, శాసనసభ్యుడిగా ఉన్నా, లాయర్‌గా పనిచేసినా, ప్రజలకు తోడూ నీడగా ఉన్న వ్యక్తి. అంతేకాదు మా పార్టీ తరపున నరసరావుపేటలో అనేక ఆందోళలు, ఉద్యమాల సందర్భంలో కూడా దాదాపు 180 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి పాల్గొని ఉద్యమాలను విజయవంతం చేసిన వ్యక్తి మరణించడం పార్టీకి తీరనిలోటు. ఆయని ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీమతి యు.కల్పన: అధ్యక్షా, నందిగామ శాసన సభ్యులు స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు గారి హఠాన్మరణం యావదాంధ్ర రాష్ట్రంలోని మాలాంటి వారితో పాటు కృ

ష్ణా జిల్లా ప్రజల్ని కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన క్రింది స్థాయి నుంచి అంచెలంచెలుగా పైపైకి ఎదిగిన మంచి వ్యక్తి. ఎమ్‌పిపి నుంచి ఎమ్ఎల్యే స్థాయికి ఎదగడమే కాకుండా రెండవ సారి కూడా శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వారు న్యాయవాద వృత్తిలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఏ పనైనా అంకిత భావంతో చేసే వారు. వివాద రహితులు. పార్టీలకతీతంగా వారు అందర్నీ ఆప్యాయంగా పలకరించేవారు. ఆయన దళిత నాయకులు. అంతే కాకుండా మాలాంటి వారందరికీ స్ఫూర్తి ప్రదాత. అలాంటి వ్యక్తి ఈ నాడు ఈ సభలో మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరంగా వుంది. ఆయన మరణంపట్ల మా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరఫున మేమందరం చింతిస్తున్నాము. వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని మా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ భగవంతుడిని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, ప్రజా ప్రతినిధులుగా ఈ సభలో మేము ప్రమాణ స్వీకారం చేస్తున్నటువంటి అత్యంత ఆనందకరమైన ఈ సమయంలో మా దళిత జాతి నాయకులు శ్రీ తంగిరాల ప్రభాకర రావు గారు శాసన సభ్యులుగా ఎన్నికైనప్పటికీ ఈ సమయంలో వారు ప్రమాణ స్వీకారం చేయలేని లోటు మాకు చాలా స్పష్టంగా కనబడుతున్నది. నేను గతంలో మంత్రిగా పని చేసినప్పుడు కృష్ణా జిల్లాకు ఇన్‌ఛార్జ్‌గా వున్న సందర్భంలో తంగిరాల ప్రభాకర రావు గారితో కలిసి పని చేయడం జరిగింది. వారు కృష్ణా జిల్లాలో విస్తృతంగా తిరిగి అందరితోనూ న్యాయంగా, ధర్మంగా వ్యవహరిస్తూ తన న్యాయ వాద వృత్తితో పాటు పార్టీ కార్యకలాపాలను కూడా అందరి మన్ననలను అందుకునే విధంగా నిర్వర్తించే నిబద్ధత వున్న నాయకులని చెప్పవచ్చును. మా నాయకులు చంద్ర బాబు నాయుడు గారి వలన మా లాంటి వాందరికీ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి వాళ్లతో మమేకమై పని చేసే అవకాశం కలిగింది. స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు గారు కూడా తెలుగు దేశం పార్టీకి, ప్రజాస్వామ్య వ్యవస్థకు నిబద్ధతతో అంకితభావంతో పని చేసి పార్టీ యొక్క మరియు కృష్ణా జిల్లా ప్రజల యొక్క మన్ననలను విశేషంగా అందుకున్న అనేక మందిలో వారు కూడా ఒకరు. వారు గొప్ప మనవతావాది మరియు నిత్యం సామాన్య, పేద ప్రజల యొక్క సేవలోనే తమ జీవితం గడుపుతూ వారి హక్కుల కోసం, అధికారాల కోసం తపన పడిన వ్యక్తి. వారు చదువుకునే రోజుల్లో అనేక ఇబ్బందులెదుర్కొన్నప్పటికీ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి న్యాయవాదిగా తన జీవితాన్ని ప్రారంభించి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అను నిత్యం కృషి చేసిన మంచి వ్యక్తిగా కృ ష్ణా జిల్లాలో ఒక గొప్ప పేరు తెచ్చుకున్నారు. వారు ఒక గొప్ప న్యాయవాదిగా, ప్రజాస్వామ్య వాదిగా మా అందరికీ స్ఫూర్తి ప్రదాత. వారు గొప్ప మానవతా వాదిగానే కాక ప్రజాస్వామ్యవాదిగా నిరంతరం ప్రజా సమస్యల పట్ల కాని, వాటి పరిష్కారం పట్ల గాని కొన్ని

సందర్భాలలో ఎమోషనల్‌గా కూడా స్పందించి కృషిచేసే వారు. మా తెలుగుదేశం పార్టీ పక్షాన టిడిఎల్‌పి నాయకుడుగా మా నాయకుడు శ్రీ చంద్ర బాబు నాయుడు గారు ఎన్నికై వారిని మా పార్టీ సభ్యులందరం అభినందించే సమయంలో వారు లేని లోటు మాకు చాలా స్పష్టంగా కనపడుతున్నది. వారు లేని లోటు మరియు వారి జ్ఞాపకాలు మా అందరిలకీ గడచిన నాలుగు రోజులనుండి వెన్నాడుతూనే వున్నాయి. వారు లేకపోవడం మా దళిత జాతినే కాదు కృష్ణా జిల్లాలోని యావన్మంది పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కూడా తీరని లోటుగా నేను భావిస్తున్నాను. వారి ఆకస్మిక మరణం పట్ల మా తెలుగు దేశం పార్టీ తరఫుననే కాకుండా మా దళిత జాతి తరఫున మరియు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల తరఫున కూడా సంతాపాన్ని ప్రకటిస్తూ ఆభగవంతుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు కూడా ఆ భగవంతుడు ఆయన లేని లోటును తట్టుకునేందుకు అవసరమైన ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని కూడా ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః థ్యాంక్యూ అధ్యక్షా, ప్రభాకర్ రావు గారి గురించి నాకు పెద్దగా తెలియకపోయినా ఈ సభలో నాతో పాటు ప్రమాణ స్వీకారం చేయవలసిన వ్యక్తి ఆయన. వరుసగా రెండవ సారి నందిగామ నియోజకవర్గం నుండి ఎన్నిక కాబడిన దళిత నాయకులు. రెండవ సారి ఎన్నిక కాబడ్డారంటే చాలా మంచి వ్యక్తి అని వేరే చెప్పనవసరం లేదు. సహజంగా కుటుంబ పెద్దను పోగొట్టుకుంటే ఆ కుటుంబంలో అలజడి, బాధ ఎలా వుంటుందో బాగా తెలిసిన వ్యక్తిని నేను. కాబట్టి వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, తంగిరాల ప్రభాకర రావు ఒక మంచి వ్యక్తి. వారు గుండెపోటుతో హఠాత్తుగా మరణించటం చాలా దురదృష్టకరం. వారు రెండవ సారి శాసనసభ్యులుగా ఎన్నిక కావడం అన్నది గమనిస్తే చూస్తే వారు చాలా నీతి నిజాయితీలు కలిగిన వారని తెలుస్తుంది. వారు ఎమ్‌పిపి స్థాయి నుంచి అంచెలంచెలుగా శాసనసభ్యుని స్థాయికెదిగి రెండవ సారి కూడా ఈ శాసన సభకు ఎన్నిక కావడం జరిగింది. వారు నిత్యం ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి ఎనలేని కృషి చేసే వారు. వారి మరణంతో తెలుగుదేశం పార్టీ ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా దురదృష్టకరం. వారు మరణించడం పార్టీపరంగానూ, వ్యక్తిగతంగానూ నాకు కూడా ఒక తీరని లోటు. వారు కృష్ణా

జిల్లా నుండి,  నేను గుంటూరు జిల్లా నుండి శాసనసభ్యులుగా  ప్రాతినిధ్యం వహించడం జరిగింది.

ఆ విధంగా పక్క జిల్లాకు చెందినవాడినైనప్పటికీ కూడా నాతో అనేకసార్లు అనేక సమస్యల మీద చర్చించుకోవడం, ఏదైనా పని ఉంటే ఫోన్‌లో సంప్రదించుకోవడం జరిగేది. ఇటీవల వారి కోరిక మేరకు నేనూ, దేవినేని ఉమామహేశ్వరరావు నందిగామ వెళ్లి రావడం జరిగింది.  వారు ప్రస్తుతం మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం.  అటువంటి మంచి శాసనసభ్యుడిని ఈ సభ కోల్పోవడం మా అందరికీ దిగ్భ్రాంతికరమైనది. వారి ఆత్మకు శాంత కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబుః అధ్యక్షా, తంగిరాల ప్రభాకరరావు గారితో నాకు 1981 నుంచి మంచి సంబంధాలు ఉండేవి. నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ చదువుకొనే రోజులలో వారు మాకన్నా ముందు ఎం.ఏ చదివారు. అందువలన వారి గురించి ఎన్నో విషయాలు మేము వింటుండేవారం. వాటిలో ఒక విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేయాలనుకుంటున్నాను. ఆయన జీవితంలో ఎపుడు కూడా అన్యాయం జరుగుతుంటే వారికి తెలిస్తే సహించే గుణం ఉండేది కాదు. అన్యాయం గానీ, అక్రమం గానీ, దారుణం గానీ జరుగుతుంటే వెంటనే చాలా తీవ్రంగా స్పందించే మంచి నాయకుడు. చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకొన్న వ్యక్తి, ప్రజలకోసం పరితపించిన నాయకుడు. తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్తగా ప్రారంభమై, మంచి నమ్మకమైన నాయకుడిగా పని చేశారు. ఆయన మన మధ్య లేకపోవడం చాలా విచారకరం. వారు మాకు పెద్దన్నయ్య లాంటివారు. అంతకు ముందు రోజు వారితో మాట్లాడి విజయవాడ వస్తున్నాను, మిమ్మల్ని కలవాలనుకున్నప్పుడు కృష్ణా జిల్లాలోని శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులందరితో కలసి ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకొందామని చెప్పి సహచర మంత్రివర్యులు దేవినేని ఉమ గారితో చర్చించడం జరిగింది. అపుడు ఆయన ఒక మాటన్నారు. తమ్ముడూ, మీరు వస్తే అందరం కలిసి భోజనం చేద్దామని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఆ మరుసటి రోజే వారు మృతి చెందిన విషయం తెలిసి చాలా బాధపడ్డాం, వెంటనే నందిగామ వెళ్లి వారికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపాం. సహచర మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమగారికి వారు కుడి భుజంగా ఉంటూ ప్రజా జీవితంలో నిత్యం పరితపించిన నాయకుడు. ఎంతో అనారోగ్యంగా ఉన్నప్పటికీ జిల్లా మంత్రివర్యులతో కలిసి పులిచింతల ప్రాజెక్ట్ సమీక్షకు

వెళ్లారు.  కార్యదీక్ష, ప్రజాసేవ పట్ల వారి నిబద్ధతను ఆ సంఘటన తెలియజేస్తుంది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, దేవుడు వారికి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులుః అధ్యక్షా, తంగిరాల ప్రభాకరరావు గారు మృతి చెందడం చాలా బాధాకరం. తొలిసారిగా మేం అందరం శాసనసభ్యులుగా గత శాసనసభలో ఉన్నప్పుడు అందరం చాలా సన్నిహితంగా మెలిగేవారం. వారు గొప్ప దళిత నాయకుడు, మంచి ఆదర్శ భావాలున్న వ్యక్తి. వారితో చాలా స్నేహపూర్వకంగా ఉండేవారం.  వారు నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించేవారు.  రాష్ట్రంలో, దేశంలో అవినీతి లేని పరిపాలన రావాలని నిత్యం కోరుకొనేవారు. గత శాసనసభ సమావేశంలో కూడా అనేక ప్రజా సమస్యల పట్ల శాసనసభలో పోరాడారు.  సహచర సభ్యులకు ఎంతో స్ఫూర్తి కలిగించేవారు.  సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపేవారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి జడ్పీటీసీ సభ్యునిగా తరవాత శాసనసభ్యునిగా ఎదిగారు.  ఆదర్శ భావాలు కలిగి వారి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.  అలాంటి మంచి వ్యక్తి ఈనాడు మన మధ్య లేకపోవడం తోటి శాసనసభ్యులుగా మేం చాలా బాధపడుతున్నాం. భగవంతుడు వారి ఆత్మకు శాంత కలుగజేయాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, కృష్ణా జిల్లాలో నందిగామ శాసనసభ్యులు తంగిరాల ప్రభాకరరావు గారి ఆకస్మిక మరణం మాకు చాలా దిగ్భ్రాంతికి గురి చేసింది. ఒక మంచి వ్యక్తిగా ప్రజా సమస్యల పట్ల, దళితుల సమస్యల పట్ల, పేదల సమస్యల పట్ల, ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలో, కృష్ణా జిల్లాలో, విజయవాడ నగరంలోని సమస్యల పరిష్కారానికి పోరాటం చేసి పేద వర్గాలకు నిత్యం అందుబాటులో ఉండే మంచి వ్యక్తి ప్రస్తుతం మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం.  గత పది సంవత్సరాలుగా కృష్ణా జిల్లాలో అనేక పోరాటాలు చేశారు.  ముఖ్యంగా ఇసుక మాఫియా మీద, అక్రమ మద్యం మీద అనేక పోరాటాలు చేసిన వ్యక్తి. మరణించేవరకు కూడా మంచి ఆరోగ్యంతో ఉన్న ఆయన ఆరోజు రాత్రి హఠాన్మరణం చెందడాన్ని మేమందరం జీర్ణించుకోలేకపోయాం.  అంతకు ముందు మేం కలిసినపుడు మనమందరం కలిసి శాసనసభకు వెళదామని వారు చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. ఏది ఏమైనా ఈ శాసనసభలో ఆయన లేకపోవడం, వారి సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడడం చాలా బాధాకరం. మా అన్న తంగిరాల ప్రభాకరరావు గారికి ఈ సభ ద్వారా మా సానుభూతిని

తెలియజేస్తూ, వారి కుటుంబసభ్యులకు పూర్తిగా అండదండలు అందిస్తామని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.మాణిక్యాలరావుః అధ్యక్షా, తంగిరాల ప్రభాకరరావుగారితో నాకు వ్యక్తిగత పరిచయం లేకపోయినా గతంలో వారు శాసనసభ్యునిగా చేసిన పనులు గానీ, వారి నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న విషయం తెలిసిన వ్యక్తిగా, ప్రస్తుత శాసనసభకు ఎన్నికై, శాసనసభ్యునిగా ప్రమాణస్వీకారం కూడా చేయకుండానే చాలా తక్కువ వయసులో మరణించడం ఈ శాసనసభకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దశ దిశ నిర్దేశించే ఈ కొత్త శాసనసభలో వారు లేని లోటు శాశ్వతంగా ఉంటుందని భావిస్తున్నాను. అంబేద్కర్ ఆశయసాధనలో ఆయన చేపట్టిన ప్రయాణాన్ని, స్ఫూర్తిని అందరం తీసుకోవాలని భావిస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు మంచి గతులు ప్రాప్తించాలని కోరుకుంటూ మీ ద్వారా నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీరామ్ రాజ గోపాల్ః  అధ్యక్షా, తంగిరాల ప్రభాకరరావు గారి మరణం మా అందరికీ చాలా బాధ కలిగించింది. వారు రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ రెండు సార్లు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. వారు అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ అవినీతి మీద నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి, మహా నాయకుడు. ప్రత్యేకంగా వారితో నాకు సత్సంబంధం ఉంది. వారి నియోజక వర్గం ప్రక్కనే మా నందిగామ నియోజక వర్గం ఉంది. అన్ని విషయాల్లో మేము ఇద్దరం కలిసి మెలిసి పోయేవాళ్లం. అవినీతి మీద ఎంతటి అధికారినైనా, ఎంతటి నాయకుణ్ణైనా ఆయన ఖండించేవారు. ఆయన చనిపోయే రోజు మాతో పాటు పులిచింతల ప్రాజెక్టు, మున్నేరు ప్రాజెక్టుల పర్యటన చేసి ఆరోజంతా మాతోనే వున్నారు. అలాంటి మహా నాయకుడు ఈనాడు లేకపోవడం వాళ్ల నియోజక వర్గానికే కాదు, మా నియోజక వర్గ ప్రజలకు కూడా తీరని లోటు. ఆయన ఒక ఆదర్శప్రాయమైన దళిత నాయకుడు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా, తంగిరాల ప్రభాకరరావు గారు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఆయన ఎంపీపీ స్థాయి నుంచి రెండవ సారి ఎంఎల్ఏగా ఎన్నిక కావడం ఆషామాషీ విషయం కాదు. ఎందుకంటే ప్రజలకు సేవ చేసి వారితో మంచిగా ఉంటే తప్ప అది సాధ్యం కాదు. ఆయన ఎంతో మంచి వ్యక్తి కాబట్టి రెండవ సారి కూడా ఎన్నిక కావడం జరిగింది. దురదృష్టవశాత్తూ ఆయన ఈరోజు మనతో పాటు ప్రమాణ స్వీకారం

చేయలేకపోవడం చాలా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారు రెండవ సంతాప ప్రతిపాదన చేస్తారు.**

**సంతాప ప్రతిపాదన**

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యురాలు శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.**

అధ్యక్షా, విధి ఎంత బలీయమైనదంటే మొన్న ఎన్నికల్లో ఒక మీటింగును అడ్రస్ చేసి అక్కడ నుంచి కారులో వెళతూ యాక్సిడెంట్‌కు గురై తేదీ 24.04.2014న చనిపోవడం జరిగింది. శోభానాగిరెడ్డి గారు ఒక రాజకీయ కుటుంబంలో పుట్టి చిన్న వయస్సులోనే ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. ఆమె మూడు సార్లు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. ఆర్టీసీ బోర్డు ఛైర్‌పర్సన్‌గా కూడా పని చేశారు. త్రాగునీటి కోసం కర్నూలు జిల్లాలో ప్రధాన కాలువ కె.సి.కాలువ నుంచి నీళ్లివ్వడం కోసం అనేక పోరాటాలు చేశారు. రైతు సమస్యల పట్ల కూడా రాజీలేని పోరాటం చేశారు. గత శాసన సభలో వారు చాలా చురుకైన పాత్ర పోషించడం జరిగింది. వారు అందరితో స్నేహశీలిగా, సౌమ్యురాలిగా ఉంటూ ముందుకు పోయిన వ్యక్తి. అలాంటి వ్యక్తి ఈరోజు ఈ సభలో లేకపోవడం చాలా బాధ కలుగుతున్నది. ఏదేమైనా విధిని మనమెవరం తప్పించుకోలేమనడానికి ఇదొక ఉదాహరణ. వారి మరణం పట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియచేసుకుంటూ, శోభా నాగిరెడ్డి గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

ఈ సభలోనే వారి భర్త గారైన నాగిరెడ్డి గారున్నారు. ఒక్కోసారి ఇలాంటి సంఘటనలు జరగడం పట్ల బాధేస్తుంది. ఏదేమైనా మనస్సు స్థిమితం చేసుకుని ముందుకు పోవాలని వారికి తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు కూడా నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:  అధ్యక్షా, నిజంగా ఇటువంటి పరిస్థితుల్లో శోభమ్మ గారి గురించి మాట్లాడాల్సి వస్తుందని నేను కలలో కూడా అనుకోలేదు. శోభమ్మ నాకు నిజంగా అక్కలాంటిది. మా నాన్నగారు చనిపోయిన తరువాత కుటుంబం అంతా అలజడిగా వున్నప్పుడు, కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టి నేను బయటకు వచ్చినప్పుడు, రాజకీయంగా అంతరించిపోతామన్న మాటలు అందరూ చెబుతున్నప్పుడు శోభమ్మ నిజంగా నాకు అక్కలాగా

తోడుగా నిలబడ్డారు. అలాంటి వ్యక్తి గురించి నేను సానుభూతి తెలుపుతూ ఈ శాసనసభలో మాట్లాడ వలసి వస్తుందని నేను కలలో కూడా అనుకోలేదు. ఒక రాజకీయ కుటుంబంలో శోభమ్మ పుట్టడం, 27 ఏళ్ల వయస్సుకే ఎం.ఎల్.ఏగా ఎన్నికవడం ఆ తరువాత వరుసగా తాను ఎప్పుడు ఎం.ఎల్.ఏగా నిలబడినా ఓటమి అనేది లేకుండా ఎం.ఎల్.ఏగా గెలవడం జరిగింది. ఇవాళ ఆమె మన మధ్య భౌతికంగా లేకపోయినా, ఒక్క మీటింగులో కూడా ప్రసంగం చేయకపోయినా కూడా ఆళ్లగడ్డ ప్రజలు అయిదవ సారి శోభమ్మను 18,000 ఓట్ల మెజారిటీతో గెలిపించారు. ఉప ఎన్నికలు జరుగుతాయని తెలిసి కూడా శోభమ్మ భౌతికంగా లేకపోయినా కూడా ఆళ్లగడ్డ ప్రజలు ఆమె పట్ల వాళ్లు పూర్తి విశ్వాసం చూపించారు. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా 1996వ సంవత్సరంలో ఉప ఎన్నికల ద్వారా ఆమె రాజకీయ రంగ ప్రవేశం చేసారు. ఇవాళ ఆమె మన మధ్య లేరు. ఈ సభలో నా ప్రక్కనే వారి భర్త గారైన భూమా నాగిరెడ్డి గారున్నారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు శోభమ్మ చనిపోవడం, తాను కూడా నంధ్యాల నుంచి శాసన సభ్యుడిగా పోటీ చేస్తున్న తరుణంలో ఇది జరగడం, ఒక ప్రక్క ప్రచారానికి పోవాలా లేదా మరొక ప్రక్క బాధను వెలిబుచ్చుతూ ఉండిపోవాలా తెలియని పరిస్థితిలో ఆయన ఉండడం నాకు ఆరోజు బాగా గుర్తుంది. తేదీ 24.04.2014 న ఇది జరిగింది. నేను అప్పుడు గుంటూరు జిల్లా పర్యటనలో ఉన్నాను. నాకు విషయం తెలిసిన వెంటనే నా పర్యటనను ఆపేసి హైదరాబాద్‌కు బయలుదేరి దారిలోనే నాగిరెడ్డి గారితో రెండు, మూడు సార్లు ఫోన్‌లో మాట్లాడాను. అప్పుడు నా మనస్సు మనస్సులో లేకుండా పోయింది. ఆ తరువాత వెంటనే హైదరాబాద్‌కు వచ్చి నేరుగా నంధ్యాలకు బయలుదేరి వెళ్లాను. అక్కడకు వెళ్లి చూసినప్పుడు నాగిరెడ్డి గారికి ముగ్గురు పిల్లలు. వాళ్లు చాలా చిన్న పిల్లలు. వారికి సమాధానం కూడా చెప్పే పరిస్థితి లేదు. ఎన్నికల్లో తాను పోటీ చేస్తూ శోభమ్మ చనిపోయినప్పుడు పిల్లలను ఓదార్చే పరిస్థితి కూడా లేదు. అటువంటి పరిస్థితుల్లో నాగిరెడ్డి గారిని చూస్తే చాలా బాధేసింది. శోభమ్మ మా కుటుంబ సభ్యుల్లో ఒకరు. ఆమె చనిపోయినా కూడా ఆ కుటుంబానికి నేను ఎప్పుడూ తోడుగా, అండగా నిలబడతానని మనస్ఫూర్తిగా చెప్పడానికి సంతోషంగా ఉంది. శోభానాగిరెడ్డి గారు ఎక్కడున్నా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రక్కనే వున్న నాగిరెడ్డి అన్నకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మొదటి రోజు మాట్లాడే అవకాశానిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. కానీ అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా వచ్చి, మొట్టమొదటిరోజు నా చెల్లెలి సంతాప తీర్మానం మీద మాట్లాడాల్సిన పరిస్థితి రావడం చాలా దురదృష్టకరం, బాధాకం. ఏ అన్నకు కూడా ఇటువంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాను. శోభమ్మ డెసెంబర్ 16, 1969లో మా ఇంట్లో ఆఖరి సంతానంగా

జన్మించడం జరిగింది. చిన్నప్పటి నుండి ఆఖరి సంతానంగా మా ఇంట్లో ఉన్నప్పుడు కూడా చాలా పెద్దరికంగా ఇంట్లో అన్ని విషయాల్లో చురుకుగా ఉండేది. మా నాన్న గారు రాజకీయాల్లో ఉన్నప్పుడు కూడా రాజకీయంగా మా నాన్నగారితోపాటు అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేది. 1986వ సంవత్సరంలో భూమానాగిరెడ్డి గారిని పెళ్లి చేసుకున్న తర్వాత వారి ఇంట్లో కూడా రాజకీయంగా చురుకుగా ఉంటూ ఉండేది. 1996వ సంవత్సరంలో భూమా నాగిరెడ్డి గారు ఎంపీగా గెలిచిన తర్వాత బైఎలక్షన్స్‌లో శోభానాగిరెడ్డి గారు మొట్టమొదటిసారి ఎమ్మెల్యే కావడం, మళ్లీ 1999వ సంవత్సరంలో కూడా శాసన సభ్యురాలుగా గెలుపొందడం, ఆర్‌టీసీ ఛైర్మన్‌గా పని చేయడం, మళ్లీ 2009వ సంవత్సరంలో కూడా శాసనసభ్యురాలుగా ఎన్నికైన సంగతి మీకందరికీ తెలుసు. శాసనసభ్యురాలుగా ఈ శాసనసభలో ఉన్నప్పుడు పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరితో చాలా సన్నిహితంగా మెలుగుతూ, శాసనసభ్యులందరికీ ఒక చెల్లెలి మాదిరిగా ఎంతో సన్నిహితంగా ఉంటూ అందరితో కలుపుగోలుతనంగా ఉండే వ్యక్తి. అలాగే శాసనసభలో ఎప్పుడు మాట్లాడినా విలువలు తగ్గకుండా శాసనసభా గౌరవానికి ఎటువంటి భగం కలుగకుండా శాసనసభలో చాలా హుందాగా వ్యవహరించిన శోభానాగిరెడ్డి గారు ఈరోజు ఈ శాసనసభలో లేకపోవడం నిజంగా చాలా బాధాకరమైన విషయం.

భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక క్రొత్త అధ్యాయానికి తెర తీసిన వ్యక్తి శోభానాగిరెడ్డి గారు. ఎందుకంటే చనిపోయిన వ్యక్తి శాసనసభకు ఎన్నికకావడం అనేది మొట్టమొదటిసారి ఈ భారతదేశ చరిత్రలో జరిగింది. చనిపోయిన తర్వాత కూడా ఆళ్లగడ్డ ప్రజలు 18 వేల ఓట్ల మెజారిటీతో శోభానాగిరెడ్డి గారిని గెలిపించగలిగారంటే అక్కడి ప్రజలకు ఆమె ఎంత సేవ చేసింది, అక్కడి ప్రజల్లో ఆమె ఎంత మమేకమైనది, అక్కడి ప్రజలు ఆమె మీద ఎంత అభిమానాన్ని పెంచుకున్నారనే దానికి ఇదొక గొప్ప నిదర్శనం. రేప్పొద్దున ఎలెక్షన్స్ అయిపోయిన తర్వాత ఆమె ఎమ్మెల్యేగా ఉండదు. మాకు ఏమి పని చేయదు. మాకు ఎటువంటి ఉపయోగం లేదనేది తెలిసి కూడా ఆమె మీద ప్రేమ చూపించిన ఆళ్లగడ్డ ప్రజలు నిజంగా చాలా గొప్పవాళ్లని చెప్పవచ్చు. ఈరోజు అటువంటి నాయకురాలు మా చెల్లెలని చెప్పుకోవడానికి నేను చాలా గర్వపడుతున్నాను. శోభానాగిరెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ భూమా నాగిరెడ్డి : అధ్యక్షా, చాలా చాలా బాధతో మీ ముందు ఉన్నాను. ఎందుకంటే క్రొత్త రాష్ట్రం తొలి అసెంబ్లీ సమావేశంలో కండోలెన్స్ మోషన్ మీద శోభానాగిరెడ్డి గారి గురించి మాట్లాడడం అనేది నా జీవితంలో నేను ఎప్పుడు ఆలోచన చేయలేదు. శోభానాగిరెడ్డి గారు నా భార్యనే కాకుండా మేమిద్దరం ఒక మంచి స్నేహితులమని కూడా చెప్పుకోవచ్చు. ఎన్ని కష్టాలున్నా, ఎన్ని బాధలున్నా, పొద్దున్నే అన్ని విషయాలు అవి రాజకీయ పరమైనవి గానీ,

కుటుంబ పరమైనవి గానీ, ఆర్థిక పరమైన అంశాలు గానీ ప్రతి రోజు, ఒక వేళ మేము ఇంట్లో లేకపోయినా కూడా, ఎక్కడెక్కడో దూర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ కూడా, ఫోన్ల ద్వారా ప్రతి విషయం చర్చించుకున్న తర్వాతనే మా దిన చర్య ప్రారంభమయ్యేది.

మేమంతా కూడా ఎక్స్‌పెక్ట్ చేశాము. ఇద్దరం కూడా అసెంబ్లీలో ఉండాలి, అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డి గారికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటూ, వారికి ప్రతి విషయంలో ఏ చిన్న సమస్య వచ్చినా కూడా, దగ్గర ఉండాలనే విధంగా ఆమె ఎక్కువగా ఆలోచన చేసేది. ఆమె జీవితం గురించి ఒక్కసారి ఆలోచన చేస్తే, ఆమె జీవితాంతం కూడా టెన్షన్లతో బాధ్యతలతో కూడిన ఆలోచనలతో గడిచింది. 1986వ సంవత్సరంలో మా వివాహం జరిగింది. మాదంతా పెద్ద ఉమ్మడి కుటుంబం. మరి ఉమ్మడి కుటుంబంలో సంతోషాలుండవు, బాధ్యతలే ఉంటాయనే విషయం మనందరికీ తెలుసు. అటువంటి సమయంలో కూడా నా జీవితంలో ఖచ్చితంగా ఆమె ఉండాలని ఆలోచన చేసి, మేమిద్దరం మాట్లాడుకొని అప్పుడుండే కుటుంబ పరిస్థితుల్లో మేము ప్రేమ వివాహం చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

మేము చేసుకున్న వివాహంలో కూడా బాధ్యత ఉందని చెప్పాము.  ఎంత బాధ్యత ఉందంటే ఆ రోజుల్లో ఆళ్లగడ్డ ప్రాంతంలో రాజకీయాలు చేయాలన్నా ఇంట్లో నుండి బయటకు వెళ్లాలన్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. కుటుంబం పెద్దది, బాధ్యతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. అటువంటి సమయంలోనే ఎమ్మెల్యేగా ఉన్న మా సోదరుడు భూమా శేఖరరెడ్డి గారు మరణించడం, ఆ తర్వాత మా ఇద్దరి అన్నగార్లు ఒకరి తర్వాత ఒకరు చనిపోవడం, అప్పుడు ఉండే పరిస్థితుల్లో మొత్తం బాధ్యతంతా కూడా మా మీద పడింది. అప్పుడు నా వయస్సు 25 సంవత్సరాలు, శోభానాగిరెడ్డి గారి వయస్సు 20 సంవత్సరాలు. ఎవ్వరూ లేరు, కుటుంబ సభ్యులందరూ చనిపోయారుల మా ముందు ఉండే బాధ్యత మాత్రం చాలా పెద్దది.  ఎందుకంటే మా పూర్వికులు ఆస్తులతోపాటు, కుటుంబంతోపాటు, వర్గాలను కూడా మాకు ఇవ్వడం జరిగింది. మా కుటుంబం కన్నా మా వర్గాలను మేము ఎక్కువగా ప్రేమించాల్సిన పరిస్థితి ఉంది.  ఎందుకంటే మా రాజకీయం కోసం చాలా మంది ప్రాణాలను అర్పించిన వాళ్లు ఉన్నారు.  అటువంటి సమయంలో ఎలా చేయాలి, ఎలా ముందుకు వెళ్లాలి అనే ఆలోచన. బాధ్యతలు ఎక్కువ ఉన్నాయి.  మేము ఈ రాజకీయాలకు సూటవుతానా లేదా అని ఆలోచన చేస్తున్న సమయంలో ఆమె నాకు ధైర్యం చెప్పింది.  కుటుంబాన్ని నేను చూసుకుంటాను, పెద్దలు మనకు అప్పగించిన రాజకీయాలు

వాళ్లకు చెడ్డ పేరు రాకుండా ఉండే విధంగా ఆ కుటుంబాలను మనం దగ్గరకు తీసుకొని వాళ్లకు అండగా నిలబడాల్సిన బాధ్యత మన మీద ఉంది. మీరు వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి ఉండదని చెప్పి చాలా ధైర్యం చెప్పింది.

ఆ రోజు అనుకున్నాం, సరే ఏదైనా గానీ సమస్యలు ఉంటాయి ఫేస్ చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్లాము. ఆ ఎన్నికల్లో గెలవడం జరిగింది. ఆ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కూడా పెను మార్పులు జరుగుతూ వచ్చాయి. అప్పట్లో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండి ఆయన దిగిపోయిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం, ఆ తర్వాత పీవీ నర్సింహారావు గారు దేశ ప్రధాని కావాలని నంద్యాల పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని అక్కడికి రావడం, నేను ఎమ్యెలేగా ఉండి ఆయన మీద పోటీ చేయడం అన్నీ చెకాచెకా జరిగిపోయాయి. అప్పట్లో ఆ రోజు పీవీ నర్సింహారావు గారు రెండుచోట్ల పోటీ చేసి నంద్యాలకు రాజీనామా చేసిన సందర్భం. ఆ తర్వాత నేను తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ రోజు ఎంపీగా నేను కంటెస్ట్ చేయడం జరిగింది. తర్వాత ఎన్నికల్లో గెలవడం మళ్లా శోభానాగిరెడ్డి గారు ఎమ్మెల్యేగా రావడం జరిగింది. అటువంటి తరుణంలో చాలా మంది చాలా రకాలుగా ఆలోచనలు చేశారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో ఒక మహిళను తీసుకొచ్చి అభ్యర్థిగా నిలబెడితే గెలిచిన తర్వాత ఆ నియోజక వర్గానికి ఆమె ఏమి చేయగలుగుతుంది అనేటువంటి చర్చ చాలా చోట్ల జరిగింది.

అధ్యక్షా, మేం అన్యోన్య దంపతులుగా ఉన్నా అంతకంటే ముందు ఇద్దరం మంచి మిత్రులం. ఏ సమస్య ఎదురైనా ఇద్దరం కూర్చోని సమన్వయంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించే మార్గాన్ని వెతుక్కునేవాళ్లం. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గానికి ఒక మహిళా అభ్యర్థిని ఎన్నికల్లో నిలబెడితే ఎటువంటి ప్రయోజనం కల్గుతుందనే విధంగా చాలా మంది చాలా రాజకీయ పార్టీలు పలు విధాలుగా ఆలోచన చేశాయి. కానీ మేమంతా చాలా నమ్మకంతో ఉన్నాం. ఎందుకంటే స్వర్గీయ శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారి తండ్రి గారైన శ్రీ ఎస్.వి.సుబ్బా రెడ్డి గారి కుటుంబం కూడా రాజకీయ కుటుంబమే కాబట్టి రాజకీయాల్లో రాణించగలరనే నమ్మకం మాకు కల్గింది. మాది పెద్ద కుటుంబం. అందుకే ఆమె అతి పిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి రావడం జరిగింది. మా కుటుంబంలో ఆర్థిక, రాజకీయ విషయాల్లో చేదోడు వాదోడుగా మాకు వెన్నంటే ఉండి నడిపించేది. మా ఇంటికి ఇతరులు ఎవరు వచ్చినా మేం ఇతర పనుల మీద బయట తిరుగుతున్నా ఇంటికి వచ్చిన వారిని ప్రేమతో ఆపాయ్యంగా పలకరించి, వారి బాగోగులను వాకాబు చేసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునేది. ఆమె పంచే ప్రేమ, ఆపాయ్యతతో కూడిన పలకరింపును ఇంటికి వచ్చి వెళ్లిన వారు ఎప్పటికి మరవలేరు. ప్రజలతో మమేకమయ్యే వ్యక్తిగా ఆమెకు తొందరగా గుర్తింపు

రావడంతో ఆళ్లగడ్డ నియోజకవర్గానికి రాజకీయంగా ఒక మహిళామణి అందుబాటులో ఉందనే ఆలోచనను అన్ని రాజకీయ పార్టీలకు కల్గజేసింది.

అధ్యక్షా, కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గతంలో నూటికి  ఎనభై శాతం ఫ్యాక్షన్ గ్రామాలే ఉండేవి.  అందువల్ల ఆనాడు అభివృద్ధి కుంటుపడింది.  ఆ విషయం అందరికీ తెలిసిందే. అటువంటి సమయంలో ఒక మహిళా అభ్యర్థిని ఎన్నికల్లో పోటీకి పెడితే అభివృద్ధి పథంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం పయనిస్తుందనే భావనతో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారితో సంప్రదింపులు జరిపి ఆమెను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన సందర్భాన్ని  ఈరోజు  ఒకసారి గుర్తు చేయాల్సి వచ్చింది. అప్పటి నుంచి ప్రతి పర్యాయం సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓటమి అనేదే చవిచూడకుండా మంచి మెజారిటీతో గెలిచేది.  రాజకీయాల్లో ఆమె ఎంతటి పని వత్తిడికి లోనవుతున్నప్పటికీ వ్యక్తిగతంగా నాకు గానీ, మా పిల్లలకు గానీ వెన్నంటే ఉండేది.  మాకు ఏమి కావల్సి ఉంటుందో ముందుగానే ఉజ్జాయింపు చేసుకుని, ఏ అవసరమొచ్చినా సత్వరమే స్పందించే మనస్తత్వం ఆమెది. పిల్లల చదువుల విషయంలో కూడా ఆమె  ఎంతో తోడ్పాటునందించింది. ఎక్కడో ఉన్న దూరపు బంధువుల యోగక్షేమాలను కూడా తెలుసుకుని  వారికి కావల్సిన సహాయ సహకారాలను అందించే ఆమెను చూసి చాలా సందర్భాల్లో మాకు ఆశ్చర్యం కల్గేది.

అధ్యక్షా,  ఎమ్మెల్యేగా  ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సత్వర పరిష్కారానికి ఆమె చర్యలు తీసుకునేది.  ఆమె ఏ రాజకీయ  పార్టీలో ఉన్నప్పటికీ కార్యకర్తలను ఎంతో ఆపాయ్యంగా చూసుకునేది.  గతంలో మేం ఆర్థికంగా చాలా చితికిపోయినవాళ్లం. ఎందుకంటే ఒకవైపు రాజకీయ పోరు మరో వైపు వర్గ పోరు మరో వైపు నియోజకవర్గ అభివృద్ధి. మూడింటినీ సమానంగా చూడాల్సిన బాధ్యత మాపైన ఉండేది. అప్పుడు ఏ విషయంలో కూడా వెనకడుగువేయకుండా అన్నింటినీ సమానంగా చూడటం జరిగింది.  ప్రతి నిత్యం రోజు వారి కార్యక్రమాలను దినచర్యగా విశ్లేషించుకుని, సమగ్రంగా చర్చించుకుని ముందుకువెళ్లడం జరిగేది. నాతో పాటు ఆమె కూడా రాజకీయాల్లో ఉండటం వల్ల ఒకానొక దశలో నాకంటే ముందంజలో రాజకీయంగా ఆమె పాత్ర ఉండేది. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నాకంటే ఆమెకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి గౌరవించేవారు.  మొదట్లో ఆమెను రాజకీయాల్లోకి తీసుకువచ్చినప్పుడు  భూమా నాగిరెడ్డి గారు డమ్మీగా శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారిని తీసుకువచ్చారనే అభిప్రాయం చాలా మందికి ఉండేది. కానీ దిన దిన ప్రవర్ధమానంగా ఆమె రాజకీయ జీవితం ఎదిగింది. ఆమె ప్రతిభా పాటవాలు రోజురోజుకు పెరగటం ప్రారంభం కావడమే గాక త్వరగా ఆమెకు గుర్తింపు వచ్చినందుకు ఈనాడు మేమంతా ఎంతో గర్వపడుతున్నాం.

అధ్యక్షా, ఈమధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ టికెట్‌తో పోటీచేసిన సందర్భంలో నంద్యాల పట్టణంలో జరిగిన చివరి బహిరంగసభలో ఆమె ప్రసంగిస్తూ ఒక మాట చెప్పడం జరిగింది. ఆ మాట ఇప్పటికీ నాకు గుర్తుకువస్తోంది. ప్రజలతో మాట్లాడుతూ ఈరోజున మీరు ఓటు వేస్తున్నారంటే అది నాకు కాదు, శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి ఓటు వేస్తున్నారని, వారిని ముఖ్యమంత్రిగా చూడాలనేదే మన ప్రధాన ధ్యేయమని చివరి బహిరంగసభలో ఆమె ప్రసంగించడం జరిగింది. ఆరోజున శ్రీమతి షర్మిలమ్మ గారి పర్యటన కార్యక్రమం లేనప్పటికీ వారు నంద్యాల లోక్‌సభ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారనే ఉద్దేశంతో శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారు శ్రీమతి షర్మిలమ్మ గారి పర్యటనలో పాల్గొనడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పోటాపోటి ఉన్నప్పటికీ, తీవ్రమైన పని వత్తిడి ఉన్నప్పటికీ శ్రీమతి షర్మిలమ్మ గారి పర్యటనలో పాల్గొనడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని బహిరంగసభల్లో పాల్గొంటూనే నేను పోటీ చేసిన నంద్యాల నియోజకవర్గ పరిధిలో కూడా నా కోసం తన వంతు ప్రచారం నిర్వహించడం జరిగింది. శ్రీమతి షర్మిలమ్మ ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత శోభానాగిరెడ్డి గారు చాలా వత్తిడికి గుర్తైనట్టుగా నాకనిపించింది. మా దాంపత్య జీవితంలో నేనెప్పుడూ ఆమె ఆరోజున పడిన టెన్షన్‌ను చూడలేదు. రాత్రి ప్రయాణం వద్దని నేను చెప్పినప్పటికీ ఉదయం ముందస్తుగానే నిర్ణయించుకున్న కార్యక్రమం ఉందనే నెపంతో శ్రీమతి షర్మిలమ్మ గారు నంద్యాల పట్టణం నుండి బయలుదేరిన తరువాత శోభానాగిరెడ్డి గారు కూడా ఆళ్లగడ్డకు బయలుదేరి వెళ్లడం జరిగింది. బహుశా చావు కాలం దగ్గరపడుతున్నందుకే ఆ విధంగా ఆమె బయలుదేరిదేమోననే సందేహం నాకు కల్గుతోంది. బయలుదేరిన పదిహేను నిమిషాలకే నాకు ఫోన్ కాల్ వచ్చింది. రోడ్డు ప్రమాదం జరిగినట్టుగా నాకు ఫోన్ కాల్ రావడంతో వెంటనే బయలుదేరి సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి ప్రాథమిక చికిత్స అనంతరం కర్నూలుకు, వెనువెంటనే హైదరాబాద్‌కు తరలించడం జరిగింది. అప్పటికీ మాకు ఒక చిన్న ఆశ ఉండేది. కోమాలో ఉండినా సరే ఆమె బ్రతుకుతుందనే ఆశ మా అందరికీ ఉంది. కానీ భగవంతుడు మా ఆశను ఆలకించలేదు. ఆమె మరణించిన తీరు మమ్మల్ని తీవ్ర మానసిక క్షోభకు గురిచేసింది. శత్రువుకు కూడా అటువంటి మరణం సంభవించకూడదు. ఎందుకంటే ఆమె మరణించిన సమయంలోనే చాలా ప్రిస్టేజియస్‌గా సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండటంతో మేమంతా తీవ్ర ఆవేదన చెందడం జరిగింది. ఒకవైపు ప్రజల్లోకి వెళ్లాల్సిన సమయం, మరో వైపు ఆమె మరణంతో మా కుటుంబం తీవ్రంగా కుంగిపోవడం జరిగింది. కొద్ది రోజుల వరకు మేం మనుషులు కాలేకపోయాం. మా పిల్లలే నాకు ధైర్యాన్నిచ్చి ఎన్నికల ప్రచారంలో తిరగడం జరిగింది. శ్రీమతి శోభానాగిరెడ్డి గారు ఎల్లప్పుడు మా పార్టీ నాయకుల గురించి తపన పడేది. చాలాసార్లు ఆమె పడుతున్న తపన గురించి నేను కలత చెందడం జరిగింది. అయితే

చనిపోయిన వ్యక్తులు తిరిగి రాలేరు కాబట్టి ఆమె ఏ లోకంలో ఉన్నప్పటికీ భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని నేను ప్రార్థిస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక విన్నపం చేయాలని భావిస్తున్నాను. ఈ మధ్య ఫలానా రాజకీయ పార్టీ వ్యక్తులనే విషయాన్ని ప్రక్కనపెడితే అన్ని పార్టీలకు చెందిన నాయకులు చాలా మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణించడం జరుగుతోంది. నిత్యం రాష్ట్రంలో గానీ, దేశం మొత్తంలో గానీ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వార్తలు నిత్యం దినపత్రికల్లో మనం చూస్తూనే ఉన్నాం. అయితే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కానీ ఆ ప్రమాదాలకు సంబంధించిన చట్టాలు సరిగా అమలుజరగడం లేదనే విషయాన్ని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గమనించాలని నేను సభాముఖంగా కోరుతున్నాను. ఆటోల్లో గానీ, ఇతర వాహనాల్లో గానీ పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అంతేగాకుండా మద్యం సేవించి వాహనాన్ని నడపడం, డ్రైవింగ్ లైసెన్స్‌కు అర్హత లేనటువంటి వారు, చిన్న పిల్లలు కూడా వాహనాలను నడపడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలిచాను. ఏమిటంటే ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి తద్వారా తనిఖీలను ముమ్మరం చేసి అందుకుగాను బడ్జెట్‌లో ప్రత్యేకంగా గ్రాంట్‌ను మంజూరుచేసి ప్రతి యేట ప్రమాదాల సంఖ్యపై మానిటరింగ్ చేసినట్లైతే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. ఆ దిశగా నూతన ప్రభుత్వం పయనించాలని నేను సభాముఖంగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే కృషికి మా పార్టీ తరఫున ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు కూడా తోడ్పాటునందించాలని సభాముఖంగా వారిని కోరుకుంటూ, సామాన్య ప్రజల ప్రాణాలను రోడ్డు ప్రమాదాల నుండి కాపాడవల్సిన బాధ్యత ఈ శాసనసభకు ఉందని భావిస్తూ సభలో మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారి మృతి పైన మాట్లాడటం నాకు చాలా బాధగా ఉంది. ఆమెను దేవుడు ప్రసాదించిన కూతురుగా నేను భావిస్తాను. ఎన్నికల ప్రచారంలో అందరం మునిగి ఉన్న సమయంలో టి.వి. వార్తల ద్వారా ఆమె రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ఉన్నట్టుగా వినడం జరిగింది. మరి కొద్దిసేపటికే ఆమె కోమాలోకి వెళ్లినట్టుగా వార్తలు రావడంతో మేమంతా కలత చెందడం

జరిగింది. అతి చిన్న వయస్సులోనే ఆమె రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించడం జరిగింది. ప్రజలతో ఎప్పుడూ మమేకమై ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఉండేది. ఆమె అందరినీ కలుపుకుపోయే మనస్తత్వంతో ముందుకు పోయేది.

అధ్యక్షా , ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్న తరుణంలో శోభానాగిరెడ్డి గారికి యాక్సిడెంట్ జరిగిన వార్త టివీల్లో చూశాను. తీవ్రమైన గాయాలుతో మరణించడమనే వాస్తవాన్ని చూసి జీర్ణించుకోలేక పోయాం. చాలా బాధ కలిగించింది. ఎందుకంటే శోభానాగిరెడ్డి గారి కుటుంబంతో గత 25 సంవత్సరాలుగా పరిచయం ఉంది. ఎస్వీ.సుబ్బారెడ్డిగారి కుటుంబం, నాగిరెడ్డిగారు, మరియు శోభాగారు నాకు ఎంతో సన్నిహితంగా ఉంటుండేవారు. ప్రక్కపక్కనే 4,5 సంవత్సరాలుపాటు కలిసి ఉంటుండేవాళ్లం, వారింటిలో ఏ కార్యక్రమం జరిగినా మేము వెళ్లడం, అదేవిధంగా మా ఇంటికి వారు వస్తూండేవారు. ఆ విధంగా సన్నిహితంగా ఉండేవాళ్లం. శోభానాగిరెడ్డి గారు చనిపోవడమనేది వారి కుటుంబంతోపాడు వ్యక్తిగతంగా నాకు చాలా లోటు ఏర్పడింది. విడ్డూరం ఏమిటంటే తంగిరాల ప్రభాకర రావు గారు ఎన్నికల్లో గెలిచి ప్రమాణ స్వీకారం చేయకమునుపే మరణించగా, శోభాగారు ఎన్నికల ప్రచార సమయంలో రోడ్డు ప్రమాదంలో ఎన్నికలు జరుగక మునుపే మరణించడం జరిగింది. అయినప్పటికీ 18వేల ఓట్లు మెజారిటీతో ఆమె గెలుపొందారంటే వారిపట్ల వారి కుటుంబం పట్ల ప్రజల్లో ఎంత నమ్మకం, అభిమానం ఉందో తెలుస్తోంది. శోభానాగిరెడ్డి గారు చాలా సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. ఆ సమయంలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు వారికి ఏ కార్యక్రమం అప్పగించినా ఆ కార్యక్రమాన్ని ధైర్యంతో తూచా తప్పకుండా నిర్వహిస్తూ చంద్రబాబునాయుడుగారికి సన్నిహితంగా ఉంటూ పనిచేస్తుండేవారు. ఆ క్రమంలో మేమందరం కలిసి పనిచేసిన అనుభం నాకు ఉంది. ఈ సంఘటన జరగడం చాలా దారుణం అని మనవిచేసుకుంటున్నాను, నాగిరెడ్డి గారు చెప్పిన విషయం సభకు, సభద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

రోడ్డు ప్రమాదాల ద్వారా సంవత్సరానికి సుమారు 10వేల మంది వరకు విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో అత్యధికులు మధ్య వయస్కులు, చదువుకున్న వారు, యువకులు మరణిస్తున్నారు. ఈ సంఘటనలను అరికట్టాల్సిన బాధ్యత ఉంది. ఈ విషయంపై తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను. ఈరోజుల్లో వేగంగా ప్రయాణించే వాహనాలు వస్తున్నాయి. అందులోనూ గంటకు 100 నుండి 150 కిమి.ల స్పీడుతో ప్రయాణించే వాహనాలు వస్తున్నాయి. అటువంటి వాటిపై నియంత్రణ లేకపోవడమే

ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఇటువంటి యాక్సిడెంట్స్‌ను ఆపాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులుః అధ్యక్షా, ఈ వేళ శోభమ్మగారు చనిపోయి సభలో లేకపోవడం నిజంగా బాధాకరం. ఆమె చాలా చిన్న వయస్సులోనే చాలా పదవులు అనుభవించి ప్రజలకు చాలా దగ్గర అయ్యారు. 2009వ సంవత్సరం నుండి సభలో ఆమె చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది. ముఖ్యంగా రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన అనంతరం వారు ప్రజారాజ్యం పార్టీ నుండి వైఎస్ఆర్ పార్టీలో చేరడం, అనంతరం ఆ పార్టీలో చాలా చురుకైన పాత్రను పోషించారు. ముఖ్యంగా ఆనాటి ప్రభుత్వంలో ఉన్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలపై చేసిన పోరాడటంలో చాలా కీలకమైన పాత్ర పోషించారు. అటువంటి వ్యక్తి నిజంగా లేదంటే మేమందరం చాలా బాధపడుతున్నాం. ముఖ్యంగా రాష్ట్ర విభజన విషయంలో ఆమె చాలా కీలక పాత్ర వహిస్తూ ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండేందుకు కృషిచేశారు. వారు ఏ పార్టీలో పనిచేస్తున్నప్పటికీ అన్నీ పార్టీలను కలుపుకొని రాష్ట్రం సమైక్యంగా ఉండేందుకు కృషి చేశారు. వారు చనిపోయిన రోజు మేమంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొని రాత్రి 12గంటల సమయానికి ఇంటికి చేరుకొని టీవీల్లో చూస్తూ శోభగారు చనిపోయిందంటే నమ్మలేక పోయాం. ఆమె చనిపోవడం మహిళా లోకానికి, రాయలసీమ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా వైఎస్ఆర్ పార్టీకి తీరని లోటని సభాముఖంగా తెలియజేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యంగా నాగిరెడ్డిగారిని, వారి పిల్లలు అందరిని ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఆదే విధంగా దేవుడు వారి కుటుంబానికి తోడుగా ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి.చరితారెడ్డి ః అధ్యక్షా, మాజీ మంత్రి ఎస్వి. సుబ్బారెడ్డి గారి కుమార్తె, నంద్యాల ఎంఎల్ఏ భూమా నాగిరెడ్డి గారి భార్య శోభానాగిరెడ్డిగారు అతి చిన్న వయస్సులోనే రాజకీయ ప్రవేశం చేయడం జరిగింది. వారు మొదటిసారిగా 1997వ సంవత్సరంలో ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. తరువాత 4 పర్యాయాలు ఆళ్లగడ్డ ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. వారు ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఆ పార్టీకే వన్నె తెచ్చారు. అంతే కాకుండా 2012వ సంవత్సరంలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీనుండి గెలుపొందడం జరిగింది. వారు అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. వారి మరణం వైఎస్ఆర్ పార్టీకి తీరని లోటు. ప్రజాసమస్యలపై జరిపిన ప్రతిపోరాటంలో శోభక్క ముందుండి నడిపించారు. అంతే కాకుండా మహిళా లోకానికే మంచి గుర్తింపు నిచ్చారు. శోభానాగిరెడ్డి గారు స్వశక్తితో పైకిరావడం జరిగింది. నాభర్త జైలులో ఉన్నప్పుడు కూడా నాకు వెన్నంటి ఉంటూ సలహాలు ఇస్తూ, నన్నెంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఉండేది. అటువంటి

శోభానాగిరెడ్డిగారు మరణించారంటే నాకు ఎంతో బాధ కలుగుతుంది. ఎన్నికల ప్రచార సమయంలో ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా దురదృష్టకరం. శోభానాగిరెడ్డి గారు ఇకలేరు అనే వార్త విన్న కర్నూలు జిల్లా ప్రజలు శోక సముద్రంలో మునిగిపోయారు. అటువంటి విషాద సంఘటనలో కూడా ఆ కుటుంబం శోభానాగిరెడ్డి గారి నేత్రాలను దానం చేయడమనేది చాలా స్ఫూర్తిదాయకం. పెద్దలు చెప్పినట్లు నీకోసం నీవు పాటుపడితే నీలోనే మిగిలిపోతావు, నీవందరికోసం పాటుపడితే నీవందరిలో మిగిలిపోతావు అన్న విధంగా అందరి హృదయాల్లో శోభక్క మిగిలిపోయింది. ఈ రోజు శోభక్క లేకపోవడం చాలా దృరదృష్టకరం. అక్క ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటూ, ఆ కుటుంబానికి మనోధైర్యాన్నివ్వాలని భగవంతుని కోరుకుంటూ, ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. శివ ప్రసాదరెడ్డి : ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి సోదరి శోభానాగిరెడ్డిగారు లేకపోవడం చాలా విచారకరం, బాధాకరం. సహ సభ్యులందరూ చాలా విషయాలు చెప్పారు. గత పది సంవత్సరాలుగా ఆ కుటుంబంతో నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఎందుకంటే నా ప్రొద్దుటూరి నియోజకవర్గంలో శోభానాగిరెడ్డిగారి కుటుంబానికి బలమైన బంధువర్గం ఉంది. నిన్న జరిగిన ఎన్నికల్లో కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా నన్ను గెలిపించడానికి కృషిచేశారు. సోదరి శోభానాగిరెడ్డిగారు మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరం. అక్క గరించి మాట్లాడాల్సి వస్తే గృహిణిగా ఆ కుటుంబానికి ఆమె చాలా అవసరం. ఇంటిని చక్కదిద్దుకోవడంలోనూ, ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల కష్టాలను తన కష్టంగా భావించి సమస్యలను పరిష్కరించడంలోనూ, మంచి ప్రజాప్రతినిధిగా పేరు సంపాదించుకున్నారు. .

వై.ఎస్సార్. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలలో, నాయకులలో ఒక ఆత్మ స్థైర్యాన్ని నింపడంలో, ఒక భరోసాను కల్పించడంలో నిజంగా అక్క గొప్ప నాయకురాలు. ఒక గృహిణిగా, ఒక ప్రజా ప్రతినిధిగా కార్యకర్తలకు ఒక మంచి నాయకురాలిగా ఎనలేని కీర్తిని తెచ్చుకున్న ఆ సోదరి ఇక్కడ లేకపోవడం నిజంగా బాధే. చివరిగా నేను అక్కతో మాట్లాడిన మాట గుర్తొస్తే నిజంగా ఏడుపు వస్తుంది, బాధ అనిపిస్తుంది. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నా ఎన్నికలకు సంబంధించి అక్కకు చివరిగా ఫోన్ చేశాను. ఈ ఎన్నికల్లో నీ సహాయం అవసరం అక్కా, ఒక సమస్యను పరిష్కరించండి అని అక్క దృష్టికి తీసుకుపోతే, ఆ సమస్యను పరిష్కరించడమే కాకుండా చివరిగా నాతో మాట్లాడిన మాట ఏంటంటే అధ్యక్షా, ప్రసాద్ ఎక్కడా నువ్వు భయపడాల్సిన పని లేదు. నీకు నియోజకవర్గంలో మంచి పేరుంది. తప్పకుండా ఎన్నికల్లో విజయం సాధించి నాతో కలిసి నీవు కూడా అసెంబ్లీకి వస్తావని చెప్పిన ఆ అక్క ఈరోజు మన మధ్య లేకపోవడం, నేను ఒకడిగా ఈ అసెంబ్లీకి వచ్చి అక్క గురించి సంతాప సభలో మాట్లాడా

ల్సిన పరిస్థితి రావడం నిజంగా హృదయం భారమవుతుంది. బాధాకర హృదయంతోనే నేను బాధపడి చెబుతున్నాను అధ్యక్షా. ఏది ఏమైనప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు విధి చాలా బలీయమైనది. విధికి ఎవరైనా తల వంచక తప్పదు. ఏది ఏమైనప్పటికీ శ్రీమతి శోభానాగిరెడ్డి గారి కుటుంబానికి నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, శ్రీ భూమా నాగి రెడ్డి గారికి హృదయపూర్వకంగా బాధాకర హృదయంతో నా సానుభూతిని తెలియజేస్తూ, శ్రీమతి శోభానాగిరెడ్డి గారు మనమధ్య లేకపోవడం వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా నేను అభివర్ణిస్తున్నాను. రాజకీయాల్లో కొనసాగే మహిళా సోదరమణులందరికీ శ్రీమతి శోభా నాగిరెడ్డి గారు ఒక ఆదర్శప్రాయం అని చెప్పక తప్పదు. ఎందుకంటే సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో వరుస విజయాలతో ఐదు పర్యాయాలు ఎం.ఎల్.ఏ. గా గెలవడం, రెండు సంవత్సరాలు ఆర్.టి.సి. సంస్థకు ఛైర్మన్‌గా పనిచేయడం, అటు ఇంట్లోగాని, బయట గానీ సమ ర్థవంతమైన నాయకత్వం, బాధ్యతలు పోషించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకునికి చాలా అత్యంత ఆత్మీయరాలిగా ఉండడమే కాకుండా, ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలందరికీ కూడా ఆడబిడ్డగా మన్ననలు పొందిన ఆ సోదరి లేకపోవడం అన్నది చూస్తుంటే నిజంగా బాధ పడుడుతున్నాను. ఆమె శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి ఒక్కరికే కాకుండా, నాకు కూడా రక్తం పంచుకు పుట్టకపోయినప్పటికీ నిజంగా నా తల్లికి జన్మించిన సోదరిగానే భావిస్తూ, ఆ సోదరి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, మీద్వారా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం)ః కె. శ్రీధర్ రెడ్డి గారు.

శ్రీ కె. శ్రీధర్ రెడ్డిః అధ్యక్షా. శాసనసభ సభ్యునిగా తొలి మాటలు సంతాప తీర్మానం మీద మాట్లాడాల్సి రావడం బాధాకరం. ఈరోజు మనందరి మధ్య సంతోషంగా నవ్వుతూ, అంద రితో కలివిడిగా ఉండాల్సినటువంటి మా సోదరి శ్రీమతి శోభానాగిరెడ్డి గారి సంతాప తీర్మానం మీద మాట్లాడాల్సి రావడం మరీ బాధాకరం. అధ్యక్షా, శ్రీమతి శోభానాగిరెడ్డిగారు నాకు ఇరవై సంవత్సరాల నుంచి తెలుసు. తెలుసు అంటే నాకు పరిచయం లేదు. వారు తెలుగుదేశం పార్టీలో చాలా చురుగ్గా ఉండేవారు. నేను కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా ఉండేవాణ్ణి. శ్రీమతి శోభా నాగిరెడ్డిగారి పేరు, ఆమె మాట్లాడే విధానం అంతా కూడా గమనిస్తూ ఉండేవాణ్ణి. నేను చాలా మందికి చెప్పేవాణ్ణి. మహిళలు రాజకీయాల్లోకి రావాలి. ఆ వచ్చిన మహిళలు శ్రీమతి శోభానాగి రెడ్డిగారిలాగ సభ్యత, సంస్కారంతో పద్ధతిగా ముందుకు సాగాలి. చూడ ముచ్చటగా ఒక మంచి మాట చెబుతూ పదిమందికీ ఆదర్శంగా ఉండే విధంగా ఉండాలని పదేపదే చెబుతూ వచ్చాను. ఆ క్రమంలో శ్రీమతి శోభానాగిరెడ్డి గారు తెలుగుదేశం పార్టీలోనుండి ప్రజారాజ్యం పార్టీకి, అక్క డ్నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. నేను కాంగ్రెస్ పార్టీలో నుంచి జగ

న్‌మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో పనిచేస్తూ, మేమిద్దరం కలిసి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో అనేక సందర్భాల్లో పని చేశాం. ముఖ్యంగా వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిగారు కడప పార్లమెంట్ ఉప ఎన్నికలో పోటీ చేసినప్పుడు, శ్రీమతి విజయమ్మగారు సమైక్యాంధ్ర రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసినప్పుడు, శ్రీమతి షర్మిల గారు ప్రజా ప్రస్థానంలో కాలినడకన పాదయాత్రలు చేసినప్పుడు అనేక కార్యక్రమాల్లో శ్రీమతి శోభానాగిరెడ్డి గారితో కలిసి పనిచేయడం జరిగింది. అధ్యక్షా, పాతిక, ముప్పై సంవత్సరాలుగా ప్రజా ఉద్యమంలో అనేకమంది మహిళా నాయకురాళ్లతో మేం కలిసి పని చేశాం అధ్యక్షా. కానీ శ్రీమతి శోభానాగిరెడ్డిగారిలో ఉన్న చొరవ, చైతన్యం, తెగువ, ధైర్యం, పదిమందినీ ఉత్సాహపరిచే తత్వం అతి తక్కువమంది మహిళల్లో ఉంటాయి. ఒక చిన్న మాట వారి గురించి తెలియజేస్తాను. శ్రీమతి షర్మిలగారి పాదయాత్ర అనంతపురం జిల్లాలో జరిగే రోజుల్లో పాదయాత్ర అయిన తర్వాత ఆ మరుసటి రోజు ఏయే గ్రామాలకు వెళ్తుందో , ఆ గ్రామంలో నలుగురితో మాట్లాడటానికి రాత్రి రెండు, మూడు, నాలుగు గంటల వరకు శ్రీమతి శోభానాగిరెడ్డి గారు తిరిగేవారు అధ్యక్షా. నేను అడిగేవాణ్ణి. అమ్మా మాకంటే ఇబ్బంది లేదు కానీ మీరు ఫ్యాక్షన్ జిల్లాలో ఉన్నారు. ఈ సమయంలో మీరు తిరగటం ఇబ్బందికరం అంటే, అలా ఆలోచన చేస్తే అడుగు కూడా ముందకేయలేం, అన్నిటికీ తెగించి ముందడుగు వేయాలని అన్నారు. ఒక చైతన్యం, తెగువ అనేవి శ్రీమతి శోభానాగిరెడ్డి గారి సొంతం. ఏదిఏమైనా శ్రీమతి శోభానాగిరెడ్డిగారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక పెదస్థాయి నాయకురాలు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గాని, ఈ రాష్ట్ర రాజకీయాల్లో గాని శ్రీమతి శోభానాగిరెడ్డిగారికి ఒక అద్భుతమైన భవిష్యత్ ఉండేది, దురదృష్టవశాత్తు ఆమె మరణం, ఆమె సంతాప తీర్మానం మీద మనం మాట్లాడాల్సి రావడం నిజంగా బాధాకరం అని తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి నాదో చిన్న సూచన అధ్యక్షా. శ్రీమతి శోభానాగిరెడ్డి గారు ఒక మహిళగా ఉండి విషాదకర పరిస్థితిలో ఎన్నికలు జరిగే వేళ మరణించారు. కర్నూలు జిల్లాలో ఒక మంచి ప్రభుత్వ పథకానికి శ్రీమతి శోభానాగిరెడ్డి గారి పేరును పెట్టాలని కోరుకుంటూ, అదేవిధంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయి. నందిగామలో శ్రీ తంగిరాల ప్రభాకరరావు గారు, ఆళ్లగడ్డలో శ్రీమతి శోభానాగిరెడ్డి గారి ఉప ఎన్నికల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు, గౌరవ ప్రతిపక్షపార్టీ నేత శ్రీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి గారు తీసుకునే నిర్ణయాలకు అందరం కూడా హర్షించే విధంగా ఆ కుటుంబాలకు అండగా ఉండాలని కోరుకుంటూ చివరిగా ఒకే ఒక మాట అధ్యక్షా, మేము అసెంబ్లీకి కొత్తగా వచ్చినవాళ్లం. మాకు నిబంధనలు, నియమాలు తెలియవు. ఏది మాట్లాడవచ్చో, ఏది మాట్లాడకూడదో తెలియదు, కానీ ఒక మాట అధ్యక్షా. శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిగారు ఈ రాష్ట్రానికి రెండు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. శ్రీ నేదురు మల్లి జనార్థన్‌రెడ్డిగారు రాజ్యసభలో సభ్యులు కూడా. శ్రీ నేదురుమల్లి జనార్థన్‌రెడ్డిగారు మరణించిన తర్వాత ఈ శాసనసభ సమావేశం కావడం ఇదే ప్రథమం కాబట్టి, నియమాలు, నిబంధనలు అనుమతిస్తే గతంలో

ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలపాటు పనిచేసిన శ్రీ నేదురు మల్లి జనార్ధన్‌రెడ్డిగారికి కూడా సంతాప తీర్మానం పెట్టి ఉంటే బాగుండేదని కోరుకుంటూ, ఏది ఏమైనా శ్రీమతి శోభానాగిరెడ్డి గారికి, వారి కుటుంబానికి ఆత్మ శాంతి కలగాలని, ఆ కుటుంబానికి అందరూ అండగా ఉండా లని, అదేవిధంగా శ్రీ తంగిరాల ప్రభాకరరావు గారికి ఆత్మ శాంతి కలగాలని, ఆయన కుటుంబా నికి అందరూ అండగా ఉండాలని కోరుకుంటూ విశాల హృదయంతో సెలవు తీసుకొంటు న్నాను.

మిస్టర్ స్పీకర్ (ప్రొటెం): శ్రీ చింతల రామచంద్రారెడ్డి గారు.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి: అధ్యక్షా, శ్రీమతి శోభానాగిరెడ్డి గారు ఐదవ పర్యాయం శాసనసభకు ఎన్నికైన తర్వాత రోడ్డు ప్రమాదంలో చనిపోవడం అత్యంత దిగ్భ్రాంతికరం. పార్టీ లకు అతీతంగా శాసనసభలోని అందరి సభ్యుల్ని విషాదంలో ముంచెత్తినటువంటి సంఘటన శ్రీమతి శోభానాగిరెడ్డి గారి మరణం. అధ్యక్షా, గతంలో శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీమతి శోభానాగిరెడ్డి గారికి ఆర్.టి.సి. ఛైర్మన్ పదవిని ఇచ్చారు. భారతదేశంలో ఇంతవరకు ఏ మహిళా ఆర్.టి.సి. ఛైర్మన్‌గా పనిచేయలేదు. శ్రీమతి శోభానాగిరెడ్డి గారికి చిన్న వయసులో ఆర్.టి.సి. ఛైర్మన్ పదవిని ఇస్తే మేమందరం ఆలోచించాం. అప్పట్లో నేను శాసనసభ్యునిగా ఆమెతో పని చేశాను. శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఆమె బ్రహ్మాండంగా, సమర్థవంతంగా పనిచేస్తుందని శ్రీమతి శోభానాగిరెడ్డి గారిని ఆర్.టి.సి. ఛైర్మన్‌గా నియమించారు. కానీ రాష్ట్రంలో ఒక మహిళను ఆర్.టి.సి. ఛైర్మన్‌గా నియమించిన తర్వాత సమర్థవంతంగా, బ్రహ్మాండంగా పనిచేసిన వ్యక్తి శ్రీమతి శోభానాగి రెడ్డిగారే. 45 సంవత్సరాల చిన్న వయసులో 5వ పర్యాయంలో శాసనసభ సభ్యురాలిగా ఎన్నికైన పరిస్థితిలో ఆమె రోడ్డు ప్రమాదంలో చనిపోవడం చాలా దురదృష్టకరం, విషాదకరం. ఈ సంద ర్భంగా ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ లాల్‌జాన్‌బాషా, మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ ఎర్రన్నాయుడు మొదలగువారు రోడ్డు ప్రమాదాల్లో మరణించారు. ఇటీవల కేంద్ర మంత్రివర్యులు శ్రీ గోపీనాథ్ ముండే గారు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. రోడ్డు నిబంధనలు కఠినతరం చేయాలి. రోడ్లపై 100, 120, 130 కి.మీ.ల వేగంతో వాహనాలు ప్రయాణం చేస్తుంటాయి. రాజకీయ నాయకులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు మొదలైన వారు విధి నిర్వహణలో భాగంగా వారి వారి వాహనాలను స్పీడ్‌గా పోనివ్వమని వారి డ్రైవర్లకు చెబుతుండడం వల్ల తరచుగా యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయి.

కాబట్టి స్పీడ్ లిమిట్‌ను పెట్టాల్సిన అవసరం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను మనవి చేస్తున్నాను. కార్లు, బస్సులు కూడా మితిమీరిన వేగంతో ప్రయాణించడం వల్ల యాక్సిడెంట్‌లకు గురవుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమంటే, రాష్ట్రంలో పలుచోట్ల మరియు హైదరాబాదు రింగ్‌రోడ్డులో కూడా ఎక్కువగా జరుగుతున్న టు-వీలర్స్ యాక్సిడెంట్‌లలో హెల్మెట్ లేని కారణంగా ఎక్కువ మంది తలకు తీవ్రగాయాలవడం వలన చనిపోవడం జరుగుతోంది. కాబట్టి, తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించే విధంగా కఠినతరంగా నియమ నిబంధనలు విధించి, టు-వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా గౌరవ శాసనసభ్యులైన శ్రీ తంగిరాల ప్రభాకరరావు గారు, శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారులు ప్రమాణస్వీకారం చేయకుండానే చనిపోవడం అనేది పార్టీలకు అతీతంగా మా శాసనసభ్యులందరిలో విషాదం నింపింది. శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, వారి కుటుంబాలకు శాంతిని చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ముఖ్యంగా శ్రీ భూమా నాగిరెడ్డి గారికి, వారి పిల్లలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి : అధ్యక్షా, శోభ అక్క లేరన్న నిజాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. నాకు వ్యక్తిగతంగా ఆమె చాలా సన్నిహితంగా ఉండేవారు. క్రొత్తగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానన్నప్పుడు, నన్ను చాలా దగ్గరగా చేరదీసి ప్రోత్సహించేది. మా ఇద్దరి మధ్యలో ఒక బలమైన ఆత్మీయత ఉంది. శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు చనిపోయిన తరువాత ఆయన పెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తుందని, శోభ అక్క నాతో చెప్పారు. నేనూ ఒక విద్యార్థిగా 'Development of Andhra Pradesh - A study on the contribution of Dr. Y.S. Raja Sekhar Reddy garu', (శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి పథకాలు-రాష్ట్రాభివృద్ధి) అనే అంశంపై పి.హెచ్.డి.చేసి డాక్టరేట్ పొందాను. శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఏయే పథకాలు పెట్టారు? అవన్నీ ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నాయి? ఎన్ని క్లోజ్ అయినాయి? ఎన్ని నీరుగారుతున్నాయి? ఎన్ని అమలులో ఉన్నాయి? అని శోభ అక్క, నేనూ పుస్తకాలు పట్టుకుని స్టడీ చేసేవాళ్ళం. నిజంగా తోడబుట్టిన అక్క కూడా నన్ను అంత దగ్గరికి తీసి ఉండదేమో! మా నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు శ్రీ భూమా నాగిరెడ్డి గారిని మా జిల్లాకు ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తే, ఆయనకంటే ఎక్కువగా మా అక్క శ్రీమతి భూమా శోభానాగిరెడ్డిగారు మా జిల్లాకు తరచుగా వచ్చి మమ్మల్ని ఎంకరేజ్ చేసేవారు. ఒకసారి మా జిల్లాలో రాజకీయాలపై అవగాహనా సదస్సును తలకోన ఫారెస్ట్‌లో ఏర్పాటు చేసినప్పుడు, సెల్ ఫోన్ సిగ్నల్స్ కూడా అందని ఆ ప్రదేశంలో, ఒక మహిళ అయినప్పటికీ, మా అక్క రెండు రోజుల

పాటు మా కార్యకర్తలందరికీ రాజకీయాలపై అవగాహన కల్పించారు. ఆ అక్క మనసుని దగ్గర నుండి చూశాను కాబట్టి చెబుతున్నాను, ఆ అక్క ఆత్మ ఈ అసెంబ్లీ చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. ఆమె ఎన్నో ఆశలతో రాజకీయాల్లోకి వచ్చింది. ఓటమి ఎరుగని నేతగా ముందుకు నడిచింది. ఆ అక్క ఏ ఆశయం కోసమైతే పరితపించిందో, ఆ ఆశయం కోసం అందరం పనిచేయాలని, ఆ అక్క ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.మాణిక్యాల రావుః  అధ్యక్షా, సోదరి శ్రీమతి శోభానాగిరెడ్డి గారు వెహికిల్ యాక్సిడెంట్ వల్ల మరణించడం చాలా బాధను కలిగించే అంశం. ఒక మహిళా చైతన్య శక్తిగా ఆమె రాజకీయ జీవితం సాగింది. ఇప్పుడే వారి కుటుంబసభ్యులు కూడా ఆమెను గురించి చెప్పారు. ఒక ఉమ్మడి కుటుంబాన్ని సంరక్షిస్తూ, నడిపిస్తూ, రాజకీయ రంగంలో కూడా ఒక చైతన్య మూర్తిగా వ్యవహరించిన సోదరి శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారి మృతికి నేను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అలాగే వారి సోదరుడు శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డిగారు, శ్రీ భూమా నాగిరెడ్డి గారు ఈ సభలో మన మధ్యనే ఉన్నారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని కలుగజేయాలని కోరుకుంటున్నాను. ఇంతకు ముందు సభ్యులు యాక్సిడెంట్‌ల గురించి చెప్పడం జరిగింది. అటువంటి సంఘటనే నా జీవితంలో కూడా జరిగింది. 19వ తారీఖున నేనూ, నా మిత్రుడు,  నా సోదరుడు శ్రీనివాసరావు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని కలిసి తిరుగు ప్రయాణమౌతున్నాం. నా సోదరుడు సౌకర్యవంతంగా పడుకుంటాడని అతనిని వేరే వెహికిల్‌లో ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేశాము. నేను మాత్రం నా వెహికిల్‌లో సురక్షితంగా చేరుకున్నాను. కేవలం 18 కి.మీ.లలో ఇల్లు చేరతారనగా, యాక్సిడెంట్ జరిగి, నా సోదరుడు మరణించడం జరిగింది. ఇక్కడ ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. యాక్సిడెంట్ జరిగింది వెహికిల్ ఫ్రంట్ పార్టుకైతే, ముందు సీట్లో కూర్చున్న నా స్నేహితుడు మరియు డ్రైవర్‌లు సీటు బెల్ట్ పెట్టుకున్న కారణంగా వారు సురక్షితంగా ఉన్నారు. వెనక సీట్లో ఉన్నాను కదా అన్న ఉద్దేశంతో సీటు బెల్ట్ పెట్టుకోని కారణంగా నా సోదరుడు  యాక్సిడెంట్ అయినప్పుడు వెహికిల్ డోర్ ఓపెన్ అయి, నేలకు తల తగిలిన కారణంగా మరణించడం జరిగింది. తప్పనిసరిగా ఈ ప్రమాదాల మీద, అలాగే సీటు బెల్ట్ పెట్టుకునే విషయమై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. దీనితోబాటుగా రోడ్ యాక్సిడెంట్‌ల ద్వారా జరిగే మరణాలను తగ్గించే విషయమై కూడా ఈ సభ ఆలోచించాల్సిన అవసరముందని మనవి చేస్తూ, సోదరి శ్రీమతి శోభానాగిరెడ్డి గారి మరణం మహిళాశక్తికి తీరని లోటు అని భావిస్తూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కలుగజేయాలని భగవంతుడిని మీ ద్వారా వేడుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఈరోజు శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. వాస్తవంగా శ్రీమతి శోభానాగిరెడ్డి గారి కుటుంబంతో, వారి సోదరుడు శ్రీ ఎస్.వి.మోహనరెడ్డి గారి కుటుంబంతో, శ్రీ భూమా నాగిరెడ్డి గారి కుటుంబంతో, మా కుటుంబానికి అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. అన్నదమ్ముల్లాగా మెలిగిన కుటుంబాలు మావి. మా కుటుంబంలో ఆడపిల్లలు లేరు. అందువల్ల శ్రీమతి శోభానాగిరెడ్డి గారిని మా స్వంత సోదరిలాగా, మా కుటుంబంలోని ఆడపిల్లగా మేము భావించేవాళ్ళం. ఎస్.వి.సుబ్బారెడ్డి గారి కూతురైనా కూడా, మా తండ్రిగారు బుడ్డా వెంకటరెడ్డి గారంటే ఆమెకు ఎంతో అభిమానం. ఎంతో ఆప్యాయంగా మా తండ్రి గారిని 'చిన్నాన్నా' అని పలుకరిస్తూ, మమ్మల్ని అందరినీ కూడా స్వంత సోదరులవలె ఆప్యాయంగా చూసుకునేది.

నేను ఈ శాసనసభకు మొట్టమొదటిసారిగా ఎన్నికయ్యాను. శ్రీమతి శోభా నాగిరెడ్డి గారు మాకందరికీ సొంత సోదరిగా సభలో మార్గదర్శకంగా ఉంటుందని భావించాను. ఈ రోజు ఆమె లేకపోవడం చాలా బాధాకరం. ఆమెకు యాక్సిడెంట్ అయిన రోజు పార్టీ నాయకురాలు షర్మిలమ్మ మా శ్రీశైలం నియోజకవర్గంలో పార్టీ ప్రచారంలో ఉన్నారు. తరువాత ఆత్మకూరు, నంద్యాల నియోజకవర్గాలకు వెళ్ళారు. అక్కడ శ్రీమతి శోభా నాగిరెడ్డి గారు కూడా ప్రచారంలో పాల్గొన్నారు. మరుసటి రోజు ఉదయం ఆళ్లగడ్డలో ప్రచారానికి వెళ్ళాలని ఆ రోజు రాత్రి ఆళ్లగడ్డకు ప్రయాణమైంది. ఆక్సిడెంట్ అయిన స్థలం నుంచి కేవలం 2, 3 నిమిషాల వ్యవధిలో ఆమె ఇంటికి చేరుకుంటుంది. అంతలోనే ఆ ప్రమాదం జరగడం భగవంతుడు తీసుకున్న నిర్ణయం. మనమందరం నిమిత్తమాత్రులం. ఆమె ఐదవసారి శాసనసభ్యురాలిగా ఉండాల్సిన వ్యక్తి, ఆమె చనిపోయినా కూడా ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలు చాలా మంచి హృదయంతో ఆదరించారు. నియోజకవర్గంలో ఆమె చిన్నవారితో, పెద్దవారితో కలిసిపోయే వ్యక్తి. ఆమె లేని లోటు ఎవరు తీరుస్తారని ఆ నియోజకవర్గం ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఆమె మహిళాలోకం గర్వించదగ్గ నాయకురాలు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ బి.రాజేంద్రనాథ్ః అధ్యక్షా, శ్రీమతి శోభా నాగిరెడ్డి గారు ఈ రోజు మన మధ్యలో లేరంటే చాలా బాధకరం, దురదృష్టం. కర్నూలు జిల్లాలో ప్రజలందరికీ ఒక అక్కగా, ఏ రోజు ఏ అవసరం వచ్చినా ధైర్యంగా, స్నేహితంగా ప్రతీ విషయంలో అక్కా అని ఫోన్ చేసి అడిగేవాళ్లం. ఈ రోజు శోభానాగిరెడ్డి గారి జీవితాన్ని మనం ఒకసారి గమనించినట్లయితే మహిళలకు తాను ఏ విధంగా స్ఫూర్తిని ఇవ్వగలిగింది, తన సామర్థ్యం వల్ల, ప్రవర్తన వల్ల మహిళలను ఎంత ధైర్యాన్ని ఇవ్వగలిగిందనే విషయాన్ని ఒకసారి మనం గమనించక తప్పదు. పెద్దాయన శ్రీ ఎస్.వి.

సుబ్బారెడ్డి గారి కుటుంబంలో, ఒక కుటుంబ సభ్యునిగా నన్ను భావిస్తారు కాబట్టి ఒక సంసారిగా తన బాధ్యతను ఉమ్మడి కుటుంబంలో తన అందరి పిల్లలను చూసుకోవడం, పెళ్లిళ్లు చేయడం జరిగింది. తాను ఎంత జాగ్రత్తగా చూసుకుందంటే, నేను ఒకరోజు గన్‌మ్యాన్‌ని అడిగాను, ఏమయ్యా, మీ భోజనాలు, మంచి చెడ్డలు ఆళ్లగడ్డలో ఎవరు చూస్తారంటే, ఎక్కడున్నా శోభమ్మ ఫోన్ చేసి ఏమి భోజనం చేశావు, ఏం వంటలు చేశారు, చివరకి పచ్చళ్లు, ఆవకాయలు ఉన్నాయా అని చెప్పి విచారిస్తారని ఆ గన్‌మ్యాన్ చెప్పాడు. అదే విధంగా భూమా నాగిరెడ్డి గారు ఇప్పుడే చెప్పారు. ఈ యాక్సిడెంట్స్ ఎందుకు జరుగుతున్నాయంటే, ముఖ్యంగా రాజకీయ నాయకులందరూ, ఇప్పుడున్న షెడ్యూల్స్ వల్ల తరచూ ఎక్కువగా రాత్రిళ్లు రోడ్ ప్రయాణాలు చేస్తున్నారు. ఈ నేషనల్ హైవేస్ ఫోర్‌లేన్, సిక్స్‌లేన్ చేసిన తరువాత రోడ్ రూల్స్‌లో ముఖ్యంగా లెఫ్ట్‌సైడ్ ఓవర్‌టేకింగ్ చాలా ఎక్కువగా జరుగుతుంది. దాని వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ లెఫ్ట్‌సైడ్ ఓవర్‌టేకింగ్‌పై కఠిన చర్య తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా శోభానాగిరెడ్డి కుటుంబ సభ్యులైన శ్రీ భూమా నాగిరెడ్డి గారికి, శ్రీ ఎస్.వి. మోహన్‌రెడ్డి గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు, పిల్లలందరికీ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్ : అధ్యక్షా, శోభమ్మ మరణం చాలా దురదృష్టకరం. నేను 1994-98 లో శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఆమె 1996లో శాసనసభకు ఎన్నిక కావడం, తరువాత 1999-2004లో నేను పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు శ్రీ భూమా నాగిరెడ్డి గారు సీనియర్ పార్లమెంటేరియన్‌గా కలిసి ఉన్నాం. ఆ విధంగా ఆ కుటుంబంతో సన్నిహిత సంబంధాలున్నాయి. అంతేకాదు అధ్యక్షా, ఆవిడ కనక దుర్గమ్మ వారి భక్తురాలు, చాలా పర్యాయాలు కుటుంబసభ్యులతో విజయవాడ కనకదుర్గమ్మ గుడికి వచ్చేవారు. వచ్చినప్పుడు వీలైనప్పుడల్లా మా ఇంటికి టీ తాగడానికి వచ్చేవారు. నోరారా నా భార్యని కూడా వదినమ్మా అని పిలిచేవారు. ఎలక్షన్ అప్పుడు ఆ సంఘటన గురించి విన్నప్పుడు నాతోబాటు, నా భార్య కూడా కలత చెందడం జరిగింది. కళ్ల ముందు అనేక పర్యాయలు ఇంటికి వచ్చిన ఆడబిడ్డ మరణించిదని ఎంతో బాధ పడ్డాం. అంతేకాకుండా ఆవిడ ఎప్పుడూ మమ్మల్ని అన్నా, వదినమ్మా అని పిలిచేవారు. మేము వ్యాపార రీత్యా కర్నూలు వెళ్లినప్పుడు అనేక సందర్భాలలో వారి కుటుంబ సభ్యులకు చెందిన హోటల్‌లో బస చేసే వాళ్లం. ఎప్పుడూ మా క్షేమ సమాచారాలు తెలుసుకునే వారు. ఆవిడ మరణించిన రోజు ఎర్రన్నాయుడు గారి మరణం, అదే విధంగా లాల్‌జాన్ భాషా గారి మరణం గుర్తుకు తెచ్చుకొని బాధపడ్డాం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, శ్రీ భూమా నాగిరెడ్డి గారికి వారి పిల్లలకి, శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి గారికి, శ్రీ ఎస్.వి. మోహన్‌రెడ్డి గారికి భగవంతుడు ఆత్మస్థైర్యం కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, ఒక సన్నిహిత కుటుంబానికి చెందిన శోభమ్మ మరణం మా అందరినీ కలచివేస్తుంది. చాలా దురదృష్టకరం. చిన్న వయసులోనే అకాల మరణం చెందడం చాలా బాధాకరం. అంచెలంచెలుగా ఉన్నతస్థానానికి ఎదుగుతూ మంచి రాజకీయ భవిష్యత్ ఉన్న శోభ ఈ విధంగా మరణిస్తుందని మేము అనుకోలేదు. 1996లో మొట్టమొదటిసారిగా శాసనసభలో అడుగుపెట్టిన్నప్పుడు, నాకున్న సన్నిహిత కుటుంబ సంబంధాల వల్ల ముందుగా శ్రీ బుడ్డా భూమా శేఖర్ రెడ్డి గారు ఆ తరువాత భూమా నాగిరెడ్డి గారితో అంతకంటే ముందుగా శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి గారితో పరిచయం ఉంది. వారి కుటుంబంతో ఉన్న సంబంధంతో అమ్మాయిని కూర్చోపెట్టి ప్రొసీజర్స్ అంతా నేర్పించేవాడిని. మా అమ్మాయి ఒక కుటుంబ సభ్యురాలిగా ఏ విధంగా ఉండాలి, సమస్యలు ఏ విధంగా ప్రొజెక్ట్ చెయ్యాలని చెప్పి, మా అమ్మాయిని నేను చూసుకుంటానని నాగిరెడ్డి గారితో చెప్పిన సందర్భాలున్నాయి. తను, చంద్రబాబు గారిచ్చిన అవకాశాలను పుణికిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, రాష్ట్రం మీద రాయలసీమ సమస్యల మీద పూర్తి అవగాహనతో కార్యాచరణతో ముందుకెళ్లిన శోభ, రాయలసీమ జనరల్ సెక్రటరీగా, దక్షిణాంధ్ర జనరల్ సెక్రటరీగా ఎంతో విస్తృతంగా తిరిగేవారు. మగవారు కూడా అంత విస్తృతంగా తిరగలేరు. ప్రతి సమస్య పై ప్రతి నియోజకవర్గానికి నేనున్నానని వెళ్లి, పార్టీ తరపున పని చేసిన వ్యక్తి ఆమె. అలాగే ఏ నమ్మకంతో చంద్రబాబు నాయుడు గారు ఒక మహిళని ఆర్‌టిసి ఛైర్మన్‌గా నియమించారో తెలుసుకొని ఆ పదవికి న్యాయం చేసిన వ్యక్తి ఆమె.

ఏ కారణాల చేతనో వేరే పార్టీకి వెళ్లినప్పటికీ న్యూస్ ఛానెల్ కార్యక్రమాలల్లో ఆమె, నేను పూర్తి స్థాయిలో తారస పడేవాళ్లం. ఆమె, నేను గట్టిగా ఆర్గ్యూ చేసే వాళ్లం. బయటకు వచ్చిన తరువాత ఒకరికొకరు అపాలజీ చెప్పుకునే వాళ్లం. ఎందుకంటే ఒక కుటుంబ సభ్యుల వలే ఉండేవాళ్లం అంతేకాదు ఇద్దరం ఒకే పార్టీలో పనిచేశాం కూడా. ఆమె తన నాయకుడి కోసం, నేను మా నాయకుడి కోసం పోరాటం చేసి బయటకి వచ్చిన తరువాత ఎంతో సఖ్యతగా వున్న విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాం. రాయలసీమ సమస్యలపై, నీటి వనరులపై ఏ విధంగా ఆమె పోరాడిందో మనం చూశాం. ఒకనాడు ఫ్యాక్షన్‌కి నిలయంగా ఉన్న ఆళ్లగడ్డ ఈనాడు ప్రశాంతంగా మారిపోయింది. దానికి కారణం జలవనరులు అనే విషయం ఇక్కడ అందరికీ తెలిసిందే. ఫ్యాక్షన్ రాజకీయాలు చెయ్యాలన్నా ఇవ్వాళ వద్దని చెప్పి పరిస్థితికి రావడానికి అక్కడ వచ్చిన జలవనరుల అభివృద్ధి కారణం. అందుకని రాయలసీమలో జలవనరుల అభివృద్ధి జరగాలని శోభ ఎప్పుడూ చెబుతూ ఉండేది. శోభ మరణం నాగిరెడ్డి గారికే కాదు మా అందరికీ కూడా బాధాకరం. ఎందుకంటే, సుబ్బారెడ్డి గారికి రాజమండ్రితో అనుబంధం ఎక్కువ. ఎందుకంటే అక్కడ బంధుత్వం ఉంది. అలాగే నాకు మా బాబాయి కుటుంబం ఆళ్లగడ్డలో ఉండడం వల్ల వారి

కుటుంబతో అనుబంధం ఏర్పడింది. అలాంటి శోభ మరణించడం బాధాకరం. ఎంతో ఉన్నత స్థాయికి ఎదగవలసిన శోభ ఈ విధంగా మరణించటం బాధాకరం. అనాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతో ఆమె తెలుగుదేశం పార్టీలో ముందుకు సాగింది. ఇవ్వాళ వేరే పార్టీలో ఉన్నా అక్కడ కూడా మంచి నాయకురాలిగా కొనసాగుతున్న నేపథ్యంలో అకాల మరణానికి గురి కావడం ఎంతో దురదృష్టకరం. ఇవ్వాళ రహదారి ప్రమాదాల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. రహదారులు అభివృద్ధి చెందుతున్నా వాహనాల వేగం పెరిగిపోతుంది. కనీస గైడ్‌లైన్స్ పాటించడం లేదు. ఇవ్వాళ మరణించిన వారి సంగతి చూస్తే, సీటు బెల్టులు పెట్టుకోకపోవడం వల్ల ముగ్గురు ప్రముఖులు పోయారు. శోభ గారు, ఎర్రన్నాయుడు, లాల్‌జాన్ భాషా గారు ఆ విధంగా చనిపోయారు. సీటు బెల్టు పెట్టుకోకపోవడం ప్రధాన కారణంగా కనబడుతుంది. కనీస బాధ్యతను మనం నేర్చుకోలేకపోతున్నాం. ఎందుకు నేర్వడం లేదు? పెద్దలు చెప్పినట్లుగా చంద్రబాబు నాయుడి గారి సారధ్యంలో రోడ్‌సేఫ్టీ మీద, స్పీడ్ లిమిట్స్ మీద అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది. యు.ఎస్, యూరప్ లాంటి దేశాలలో ఖచ్చితంగా స్పీడ్ లిమిట్స్ పాటిస్తారు. స్పీడ్ లిమిట్‌ను మెయింటెయిన్ చెయ్యగలుగుతున్నారు. దురదృష్టవశాత్తు అత్యాధునిక వాహనాలు వచ్చిన తరువాత వేగం పెరిగి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. దానిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రోడ్ జంక్షన్స్‌లో, రోడ్ క్రాసింగ్స్‌లో ఆ విధమైన చర్యలు తీసుకోవాలి. శోభమ్మ మరణం చూసినట్లయితే అక్కడ గడ్డిమేట్లు రోడ్డుపై వేయడంతో, వాహనం మితిమీరిన వేగంతో వస్తున్నందున, కంట్రోల్ చేయలేని పరిస్థితుల్లో వాహనం పల్టీ కొట్టడంతో మా శోభ మరణించిందని చెప్పడం చాలా బాధాకరం. అందుకని, రోడ్డు మీద అవరోధాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుకుంటూ, ఈ సందర్భంగా సుబ్బన్నకి, నాగిరెడ్డి గారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఏ లోకంలో ఉన్నా శోభమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్ (ప్రొటెం) : మాజీ ముఖ్యమంత్రి అయిన జనార్ధన రెడ్డి గారి సంతాప తీర్మానాన్ని వచ్చే బడ్జెట్ సమావేశాలలో పెట్టుకుందాం.**

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన తంగిరాల ప్రభాకర రావు గారి అకాల మరణం పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. శ్రీ ప్రభాకర్ రావు గారు 1950 మే నెల 1వ తేదీన జన్మించారు. సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన శ్రీ తంగిరాల ప్రభాకర్ రావు గారు ఎంఏ, ఎల్ఎల్‌బి చదువుకున్నారు. న్యాయవాద వృత్తిలో విశేష ప్రతిభ కలిగిన శ్రీ తంగిరాల ప్రభాకర్ రావు గారు దళితుల సమస్యల పరిష్కారం కోసం గణనీయమైన కృషి చేశారు. కృష్ణా జిల్లా

వీరులపాడు నుండి ఎంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులుగా పనిచేశారు. 2009-14 సంవత్సరంలో నందిగామ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా గెలుపొందారు. 13 వ శాసనసభలో అడవులు, పర్యావరణ శాఖా సంబంధిత కమిటీలో సభ్యునిగా పనిచేశారు. దళిత ప్రజా నేతగా పేరు పొందిన శ్రీ తంగిరాల ప్రభాకర రావు గారు 2014వ జూన్ 16వ తేదీన ఆకస్మికంగా మరణించారు.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన శ్రీమతి శోభానాగి రెడ్డి గారి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీమతి శోభానాగిరెడ్డి గారు, 1969 డిసెంబర్ 18వ తేదీన కర్నూలు జిల్లాలో జన్మించారు. బి.ఏ పట్టభద్రురాలైన శ్రీమతి శోభ కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి 1997-99 సంవత్సరంలో పదవ శాసనసభకు ఉప ఎన్నిక ద్వారా శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. 1993-2003లో పదకొండవ శాసనసభకు, 2009-14లో పదమూడవ శాసనసభకు ఎన్నికయ్యారు. 2002 వ సంవత్సరంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మొట్టమొదటి మహిళా ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు.

కర్నూలు జిల్లాలోని తాగునీటి ప్రధాన కాలువ కె.సి.కెనాల్, రైతుల సమస్యలపై ఆమె రాజీ లేని పోరాటం చేశారు. శాసనసభలో అనేక ప్రజా సమస్యలపై మాట్లాడారు.

స్నేహశీలిగా, సౌమ్యురాలిగా పేరున్న శోభానాగిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి వస్తూ ఘోర రోడ్డు ప్రమాదంలో 24.04.2014న మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి స్మృతికి సంతాపంగా కొద్ది సేపు మౌనం పాటిద్దాం.

**(తదుపరి సభ కొద్దిసేపు మౌనం పాటించింది)**

మిస్టర్ స్పీకర్ ప్రొటెం : సభ రేపు ఉదయం 9.00 గంటలకు తిరిగి సమావేశమవుతుంది.

**(The House then adjourned at 6.46 P.M. to meet again at 9.00 A.M. on Friday, 20 June 2014.)**